ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాతవార్త
గురువారం 31, అక్టోబర్ 2024 16 పేజీలు






## కాంగ్రెస్‌లో బయటపడ్డ వర్గ వివేధాలు

-ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు వ్యతిరేకంగా వెలిసిన ఫ్లెక్సీలు

2వ పేజీలో...

# జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభ.. దీపావళి


నేడు నరకచతుర్దశి, దీపావళి పండుగ, ధనలక్ష్మి పూజలు

వెలుగులతో కళకళలాడుతున్న గృహాలు

దీపావళి అంటే ఆనందాలు పంచి,వెలుగులు పెంచాల్సిన పండుగగా... జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభ దీపావళి.. ఆసేతు హిమచలం పిల్లలు,పెద్దలు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగ దీపావళి.చీకటిని పారదోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. దీపామాలికల శోభతో వెలుగొందే గృహంగణలు ఆనంద కోలాహ లంతో వెల్లువిరిచే అబాలగోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు,పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పళ్లు ఈ దివ్య దీపా సోయాగాలు. ఈ పండుగ ప్రతియేటా అమావాస్య రోజున సంభవిస్తుంది.ఒకే రోజు రెండు తిథిలు రావడంతో నరక చతుర్ధశి,దీపావళిని నేడు జరుపుకుంటున్నారు.

ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త





2 లో..

శ్రీకృష్ణుడు సత్యభామ సమేతుడై లోకకంతకుడైన నరకాసురున్ని సంహరించిన సంబరంగా దీపావళిని జరుపుకుంటారు. దీపావళికి ధేధూప్యమైన దివ్యకాంతుల దీపాలను అలంకరించి బాణసంచా కాలుస్తూ అందరు ఆనందాలను వ్యక్తపరుస్తారు. దీపావళి ఏ ఇంటి ముందు దీపాలు సమృద్ధిగా వెలుగుతాయో శ్రీ మహలక్ష్మి ప్రవేశిస్తుందని రుగ్వేదం చెబుతుంది. అటువంటి పుణ్యదిన సాయం సంధ్య కాలమందు లక్ష్మి స్వరూపమైన తులసి కోట ముందు తొలుత దీపాలు వెలిగిస్తారు. సర్వ ప్రాణకోటికి హృదయతాపాలను పోగొట్టు సర్వ సంపన్న శక్తురాలిగా భావించి నివేదన చేసి పూజ అనంతరం గృహమంత దీపాలంకృతం చేయడం అనావాయితీ. దీపావళి రోజున ఆకుపచ్చని రంగును కూర్చొన్న



## లాభసాటి ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా..

# రైతుల దృష్టి మరల్చాలి

2 లో..

- కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్
- కూరగాయలు, పండ్లు ఆయిల్‌ఫామ్ పంటలసాగు విస్తరించాలి
- ప్రతి క్లస్టర్‌పరిధిలో 10ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌ఫామ్ పంట విస్తరించాలి
- ఆయిల్‌ఫామ్ సాగు విస్తీర్ణంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**

జిల్లాలో లాభసాటి ప్రత్యామ్నాయ పంటల దిశగా రైతుల దృష్టి మరల్చాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయిల్‌ఫామ్ సాగు విస్తీర్ణంపై వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంట సాగులను ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో విస్తృతం చేయాలన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల కలిగే లాభాలు రైతులకు పూర్తిగా వివరించాలని కలెక్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు సూచించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో ఆహార ధాన్యాలలో స్వయం వృద్ధి సాధించేందుకు వ్యవసాయాన్ని ప్రోత్సహించామని, హరిత విప్లవం ద్వారా ఎకరానికి పండే పంట దిగుబడి 3రెట్లు పెరిగి ఆహార స్వావలంబన సాధించామని అన్నారు.





## బీఆర్ఎస్ నేతల్లో.. దళితబంధు

# గుబులు

- -లబోదిబోమంటున్న బాధితులు
- -పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుల వెల్లువ
- -మావోయిస్టుల వద్దకు చేరిన పంచాయతీ
- -అదే బాటలో మరికొందరు బాధితులు

**చర్ల, ప్రభాతవార్త :**

దళితబంధు పథకం ఇప్పిస్తామని కమీషనర్‌లకు కక్కుర్తి పడిన లక్షల రూపాయలు కాజేసిన కొందరు బీఆర్ఎస్ నేతలకు కమీషన్ దారులకు దళిత బంధు పథకం గుదిబండగా మారింది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ఏడాది సమయం ఉన్న తరుణంలో దళితుల ఓట్లను ఓటు బ్యాంకుగా మారల్చేందుకు హడావుడిగా దళిత బంధు పథకాన్ని ప్రారంభించింది. దళిత బంధు పథకం ద్వారా ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు రూ.10లక్షలు అందిస్తామని ప్రకటించింది. అందుకు అనుగుణంగా పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించింది. తొలివిడతగా ప్రతి నియోజకవర్గానికి వంద వరకు మంజూరు చేసింది. ఇదే అదునుగా భావించిన కొందరు బీఆర్ఎస్ నేతలు దళారీ అవతారం ఎత్తి దళిత బంధు ఇప్పిస్తామని అందిన కాడికి దండుకున్నారు.

-కొంప ముంచిన రెండోవ విడత

2వ పేజీలో...

## భద్రాద్రిలో భారీగా గంజాయి పట్టివేత

2 లో..

# లాభసాటి ప్రత్యామ్నాయ పంటల దిశగా రైతుల దృష్టి మరల్చాలి

(మొదటి పేజీ తరువాయి..)

మన దేశ జనాభాలో అధికంగా వ్యవసాయంపై ప్రజలు ఆధారపడినప్పటికి జిడిపిలో వ్యవసాయ వాటా కేవలం 16శాతం మాత్రమే ఉందన్నారు. వ్యవసాయం ద్వారా అధిక లాబాలు రైతులకు వచ్చేలా చేసేందుకు మన ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడం ద్వారా సమాజంలో అంతరాలను తగ్గించవచ్చని, గ్రామీణ ప్రాంతాలలో మనం విప్లవం సాధించేందుకు మన దగ్గర ఉన్న జ్ఞానాన్ని క్షేత్రస్ధాయికి తీసుకొని వెళ్లాలన్నారు. వరి పంటసాగు విస్తీర్ణం తగ్గించాలని దీనికి ప్రత్యామ్నయంగా కూరగాయలు, పండ్లు, ఆయిల్‌ఫామ్ సాగు విస్తీర్ణం పెంచాలన్నారు. ఆయిల్‌ఫామ్ పంటల సాగుకు మన భూములు అనుకూలంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పామాయిల్ పంటకు కూలీల అవసరం లేదని పురుగులమందు బాధ ఉండదని కోతుల జంతువుల బెడద ఉండదని, అధిక లాభాలు ఉంటాయన్నారు. రాబోయే నెలరోజుల్లో జిల్లాలోని ప్రతి క్లస్టర్ పరిధిలో 10ఎకరాల విస్తీర్ణంలో ఇద్దరు రైతులచే కొత్తగా ఆయిల్‌ఫామ్ పంట వేసేలా వ్యవసాయ విస్తరణ అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తూ లాభాలు పొందిన రైతులను గుర్తించి వారి సక్సెస్ స్టోరీలను రైతులకు వివరించాలని క్షేత్రస్ధాయిలో రైతులను పర్యటను తీసుకొని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంట ద్వారా రైతులకు ఆదాయం వస్తుందని ప్రభుత్వం సబ్సిడి సైతం అందిస్తుందన్నారు. రైతులకు వరిపంట ద్వారా ఎంత ఆదాయం లభిస్తుంది, ఆయిల్ పంప్‌సాగు చేస్తే మూడు సంవత్సరాల తర్వాత నెలకు ఎంత లాభం వస్తుందో స్పష్టంగా తెలియజేస్తూ అవగాహన కల్పించాలని, వరి పంట సాగు చేయడంలో ఉన్న కూలీల ఇబ్బంది, కోతులు, వరదల వల్ల వచ్చే నష్టాలు ఆయిల్‌ఫామ్ పంట సాగులో ఉండవని, రైతులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి పుల్లయ్య, జిల్ల హార్టి కల్చర్ అధికారి ఎం.వి.మదుసూదన్, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతల్లో దళితబంధు గుబులు

(మొదటి పేజీ తరువాయి..)

మొదటి విడతలో నియోజకవర్గానికి వంద వరకు మంజూరు చేసిన ప్రభుత్వం రెండవ విడతలో నియోజకవర్గానికి రెండు వేలు వరకు మంజూరు చేస్తామని హామీ గుప్పించింది. ఇదే మంచి తరుణం అని భావించిన బీఆర్ఎస్ నేతలు మరికొందరు దళారీలు అవతారం ఎత్తి దళిత బంధు ఇప్పిస్తామని పెద్ద మొత్తంలో అందిన కాడిని దండుకున్నారు. దళిత బంధు పథకం వస్తుందని ఆశించి నిరుపేదలు కొందరు ఇంట్లో ఉన్న సామాగ్రినగా నట్ర అమ్మి మరీ దళారీలకు ముడుపులు చెల్లించుకున్నారు. ఇదోగో వస్తుంది అదిగో వస్తుంది అంటు బాధితులను ఇళ్ళ చుట్టూ తిప్పించుకున్నారు. ఇంతలోనే ఎన్నికల కోడ్ వచ్చింది. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెందడంతో దళిత బంధు పథకం ఆటకెక్కింది.

**-మా డబ్బులు మాకివ్వండి**

బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల స్టంట్‌లో భాగంగా తీసుకువచ్చిన దళిత బంధు పథకం నిరుపేదల పాలిట శాపంగా మారగా కొందరు బీఆర్ఎస్ నేతలు చోటామోటా నాయకులకు దళారీలకు కాసులు కురిపించింది. దళిత బంధు వస్తుందని ఆశించి భంగపడ్డ వారు. మా డబ్బులు మాకు ఇవ్వండి అని నాయకులు చుట్టు కాళ్లు అరిగేలా తిరిగినా నేటికి కొందరు నేతలు దళారీ డబ్బులు తిరిగి చెల్లించలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఇప్పటికే ఎందరో బాధితులు పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కుతున్నారు. చోటా ... మోటా నాయకుల దగ్గర నుంచి బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీలకు చెందిన నేతలు దళారీలు, మధ్యవర్తులు ఇలా అనేకమందిపై దళిత బంధు బాధితులు ఆయా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదులు చేస్తున్నారు. దళిత బంధు పంచాయతీకి పోలీసుస్టేషన్ నుంచి మావోయిస్టుల వద్దకు చేరింది. తాజాగా భూపాలపల్లి జిల్లాలో దళిత బంధు ఇప్పిస్తామని మోసం చేసిన బీఆర్ఎస్ నేతలను మావోయస్టులు టార్గెట్ చేస్తూ లేఖ విడుదల చేయడం కలకలం రేపింది. మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ పేరిట కొందరు బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేస్తూ లేఖ విడుదల కావడంతో దళితబంధు ఇప్పిస్తామని డబ్బులు కాజేసిన నాయకుల్లో అలజడి మొదలైంది. నాయకుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగిన లబ్ధిదారులు తమ డబ్బులు రావేమో అని భంగపడ్డ వాళ్ళు కొందరు మావోయిస్టులను ఆశ్రయిస్తుండడం నేతల్లో గుబులు పుట్టింది.

# కాంగ్రెస్‌లో బయటపడ్డ వర్గ వివేధాలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలంలోని కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు తరా స్థాయికి చేరుకున్నాయి. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టరన తెల్లం వెంకట్రావుకు వ్యతిరేకంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం ఫ్లెక్సీలు వెలిసాయి. ఇందిరామ్మ కమిటీ నియామకల్లో నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన బీఆర్ఎస్, సీపీఐలకు చెందిన పలువురు నాయకులను, కార్యకర్తలను భద్రాచలం ఎమ్మెల్యే చొరవతో ఇందిరామ్మ కమిటీలలో నియమించడం పట్ల స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఈ బ్యానర్లు వెలిసాయి. దీంతో భద్రాచలం డిఇజన్‌లోని ఈ బ్యానర్ల విషయం చర్చ నీయాశం అయింది. మండల పరిధిలోని నర్సాపురం, రేగుబల్లి, లక్ష్మీనగరం, ములకపాడు తదితర గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలో చోటు దక్కని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ ఫ్లెక్సీలను కట్టినట్లు గుసగుసాలు వినపడుతున్నాయి. ఇటీవల రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామానికి వచ్చిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన యువతతో ఒక సమావేశమైయ్యారు. ఈ సమావేశంలో కొందరు పార్టీ నాయకులు, యువకులు ఇందిరమ్మ కమిటీలలో కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్న వారికి అన్యాయం జరిగిందని పొదెం వీరయ్యకు ఫిర్యాదు చేశారు. ఏదీ ఏమైనా దుమ్ముగూడెం మండలంలోని కాంగ్రెస్ పార్టీలో వర్గా విభేధాలు తరా స్థాయికి చేరుకున్నాయి.

# భద్రాద్రిలో భారీగా గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



రాష్ట్ర ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఖమ్మం డివిజన్ డిప్యూటీ కమీషనర్, అసిస్టెంట్ కమీషనర్ జారీ చేసిన గంజాయి యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో భారీగా గంజాయి పట్టుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. జిల్లా టాస్క్‌ఫోర్స్ 118 కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కూనవరం రోడ్డులోని ఆర్టీఏ కార్యాలయం వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న రెండు ఆటోలను నిలువరించి తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి ఉండటాన్ని గమంచామని, ఆటోల ఉన్న పట్టుకునే ఒక వ్యక్తి పారిపోగా, మరో ఇద్దరు పట్టుబడ్డారని అన్నారు. ఒడిస్సా రాష్ట్రంలో కలిమెల అటవీ ప్రాంతం నందు గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుంచి ఎండు గంజాయిని కొనుగోలు చేసి భద్రాచలం మీదుగా హైదరాబాద్ తరలించి అక్కడ అధిక ధరలకు అమ్మతామని పట్టుబడిన నిందితులు విచారణలో తెలిపారని అన్నారు. తరలిస్తున్న ఎండు గంజాయిని, రవాణాకువ ఆడిన ఆటోలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.30లక్షలు ఉంటుందని నిర్ధారించారు. ఈ తనిఖీల్లో ఎస్సై గౌతమ్, సిబ్బంది రామకృష్ణగౌడ్, హబీబ్‌పాషా, వెంకటనారాయణ, గురవయ్య, సుమంత్, శ్రావణి, రమేష్, పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 :

రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిశారు. తొలుత శ్రీసీతారామ చంద్ర స్వామి ప్రసాదం అంద జేసి ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం పినపాక నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. పులుసుబొంత ప్రాజెక్టు, రేగులగండి చెరువు, సీతారామ ప్రాజెక్టు లింక్ కెనాల్, మార్లెళ్లపాడు గ్రావిటీ, పేరంటాల చెరువు అభి వృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేయగా



ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీనిచ్చినట్లు ఎమ్మెల్యే పాయం తెలిపారు.

**- టీపీసీసీ అధ్యక్షున్ని కలిసిన ఎమ్మెల్యే పాయం**

తెలంగాణ పీసీసీ అధ్యక్షులు బొమ్మా మహేష్‌కుమార్‌గౌడ్‌ను బుధవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిసి శ్రీసీతారామచంద్రస్వామి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి ముందుస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభ దీపావళి

(మొదటి పేజీ తరువాయి..)

శ్రీ మహలక్ష్మి పటాన్ని లేదా వెండితో తయారు చేసిన లక్ష్మి దేవి ప్రతిమను పూజించాలని ఆధ్యాత్మిక పండితులు పేర్కొంటున్నారు. దీపావళి రోజున ఉదయం 5గంటలకు లేచి తలస్నాన ం చేసి పూజ మందిరం ఇంటిని శుభ్రం చేసుకుంటారు. గడపకు కుంకుమ,గుమ్మానికి తోరణాలు,పూజ మందిరంలో అందమైన ముగ్గులతో తీర్చిదిద్దుకోవాలి.తెలుపు బట్టలు ధరించాలి,పూజ గదిలో పటాలకు గంధం,కుంకుమ,పూలతో అలంకరించుకోవాలి. ఎర్రటి అక్షింతాలు,ఎర్ర పమన తెలుగు వారికి ఆశ్వయుజ మాసంలో నరక చతుర్ధశి, దీపావళి(అమావాస్య) బలి పాఢ్యమి..నరకాసురుని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించిన శ్రీరాముడు సతిసమేతంగా అయోధ్యకు తిరిగివచ్చినప్పుడు ప్రజలు ఆనందోత్స వాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం తెలుపుతుంది. పద్మాలు,తెలుపు కలువలు,గులాబి పూలతో పూజించాలి.జామకాయలు,రవ్వలడ్డులు,అరిసెలు,కేసరి వంటి పిండిపదార్ధాలను నైవేద్యం పెట్టి శ్రీలక్ష్మి అష్టస్త్రోత్రం పటించాలి. దీపావళి పర్వదినాన దేవాలయాల్లో శ్రీలక్ష్మి అష్టస్త్రోత్ర నామ పూజ చేయడం వలన గృహంలో సిరిసంపదలు వెల్లువిరిస్తాయని పండితులు చెబుతున్నారు. దీపావళి అంటే ఆనందాలు పంచాల్సి న,వెలుగులు పెంచాల్సి న పండుగగా ప్రజలు జరుపుకుంటారు.

# నవంబర్ 5న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు హాజరై అభిప్రాయాలు తెలపాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**నవంబర్ 5న ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి కమీషన్ ప్రతినిధుల బృందంచే ప్రజాభిప్రాయసేకరణ**

ఖమ్మం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సి న అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాల, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బిసి కమీషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 5న ఖమ్మం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం కానున్నదని అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు హాజరై తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకంగా నేరుగా సమర్పించాలని జిల్ల కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో నవంబర్ 5న ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు కమీషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బిసి వెల్ఫేర్ శాఖ కమీషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు సంబంధించి అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు వ్రాతపూర్వక సమర్పణలు, అభ్యర్ధలను నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ సమర్పణలు, అభ్యర్దనలు, సలహాలు,ఆక్షేపణలను కమీషన్‌కు నివేదించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# 118 కేజీల గంజాయి పట్టివేత

## - రెండు ఆటోలు స్వాధీనం...
## ఇద్దరు అరెస్టు.. ఒకరు పరారు

కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త: ఒరిస్సా కలిమెల నుంచి హైదరాబాద్‌కు ఆటోలో అక్రమంగా తరలి వెళ్తున్న గంజాయిని బుధవారం ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే... ఒరిస్సా కలిమెల్ల నుంచి హైదరాబాద్‌కు రెండు ఆటోల్లో గంజాయి వెళ్తుందని సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అండ్ ఎక్సైజ్ పోలీసులు కలిసి ఆర్టీవో చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేపట్టారు. అనుమానంగా వచ్చినటువంటి రెండు ఆటోల్లో తనిఖీలు నిర్వహించగా అందులో గంజాయి ఉన్నట్లుగా గుర్తించారు. గంజాయిని వేయగా 118 కేజీలు ఉన్నట్లు నిర్ధారించారు. గంజాయితో పాటు రెండు ఆటోలను, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. మరో వ్యక్తి పరారయ్యాడని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. పట్టుకున్న గంజాయి, వాహనాల విలువ కలిపి రూ.31.50 లక్షలుగా ఉంటుందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్ తెలిపారు. అరెస్టు అయిన వ్యక్తుల్లో హైదరాబాద్‌కు చెందిన కనిగల సాత్విక్, మణుగూరుకు చెందిన గుంజు ఆమోస్‌ను అరెస్టు



చేయగా సపావత్ వెంకన్న పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ గౌతమ్, సిబ్బంది రామకృష్ణ గౌడ్, హబీబ్ పాషా, వెంకటనారాయణ, గురవయ్య, సుమంత్, శ్రావణి, రమేష్‌లు పాల్గొన్నారు. గంజాయిని పట్టుకున్నటువంటి టీమ్‌ను ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్యలు అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## ఇద్దరు మావోయిస్టు కమిటీ సభ్యులు లొంగుబాటు

### - వివరాలు వెల్లడించిన ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 30 - ప్రభాతవార్త: నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు ఎస్పీ రోహిత్‌రాజు తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు



వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాకు చెందిన సోడి పొజ్జి అలియాస్ చిలుక, మడివి సోమిడి అలియాస్ రమ్యలు స్వచ్ఛందంగా లొంగిపోయినట్లు చెప్పారు. ఏరియా కమిటీ సభ్యురాలు అయిన పొజ్జి అలియాస్ చిలుక నిషేధిత సీపీఎం మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం – అల్లూరి సీతారామరాజు డివిజన్‌లోని చర్ల ఎల్‌వోఎస్ కమాండర్‌గా పనిచేస్తోంది. తన సోదరుడైన సోడి జోగయ్య ప్రోత్సాహంతో మావోయిస్టు పార్టీలో చేరింది. ఏరియా కమిటీ సభ్యురాలైన మడవి సోమిడి అలియాస్ రమ్య 2019లో మావోయిస్టుల్లో చేరింది. సోడి జోగయ్య ఆధ్వర్యంలో నిషేధిత మావోయిస్టు పార్టీలో చేరి 2024 మే నెలలో ఏరియా కమిటీ మెంబర్‌గా ప్రమోషన్ పొంది మణుగూరు ఏరియా ఎల్‌వోఎస్‌గా ఇప్పటి వరకు పనిచేసిందని అన్నారు. వీరిద్దరు స్వచ్ఛందంగా పోలీసులకు లొంగిపోయినట్లు చెప్పారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 30 - ప్రభాతవార్త: జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ రోహిత్‌రాజు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఈ సందర్భంగా ఎస్పీ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. టపాసులు పేల్చే సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఆకాంక్షించారు.

## నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌ఢీకొని తండ్రికూతురు దుర్మరణం

### -మధిర రైల్వేస్టేషన్ సమీపంలో సంఘటన





మధిర,అక్టోబర్30ప్రభాతవార్త: రైలుదిగి పట్టాలు దాటుతున్న తండ్రికూతురును వేగంగా వచ్చిన నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌రైలు ఢీకొనడంతో ఇరువురు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన బుధవారం సాయంత్రం మధిర రైల్వేస్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. మధిర రైల్వే జీఆర్‌పి పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. మధిర మండలం మల్లారం గ్రామానికి చెందిన కొంగర కేశవరావు(54) ఆయన కూతురు నూకారపు సరిత (28)తో కలిసి విజయవాడలోని ఆసుపత్రికి వైద్యచికిత్సల నిమిత్తం వెళ్ళి తిరిగి ఇంటర్‌సిటి రైల్లో మధిరకు చేరుకున్నారు. రైలుదిగి పట్టాలు దాటుతున్న క్రమంలో వీరితో ఉన్న మృతురాలు సరిత కుమారుడు పట్టాలు దాటి వెళ్ళగా, అనారోగ్యంతో ఉన్న కేశవరావు పట్టాల మధ్య కూలపడడంతో ఇతన్ని లేపి పక్కకు తీసేక్రమంలో వేగంగా వస్తున్న నవజీవన్ రైలు వీరిని ఢీకొట్టింది. ఈప్రమాదంలో ఇరువురి తలలకు తీవ్రగాయాలు కావడం,కేశవరావు కాలు ముక్కలు కావడం జరిగింది. సంఘటన జరిగిన ప్రాంతం రైల్వే ప్లాట్‌ఫాం కు అతిచేరువలో ఉండడంతో ఈప్రమాదసంఘటనను చూసిన పలువురు పోలీసులకు సమాచారం అందించారు. ఈప్రమాదంను చూసిన బాలుడు నిశ్చేష్టుడై రోదిస్తుండడం ఇరువురు మృతిచెందిన తీరు అక్కడి వారిని కంటతడి పెట్టించింది. మృతులు ఇరువురిని గుర్తించడంతో వారి బంధువులకు సమాచారం అందించినట్లు జీఆర్‌పి ఎస్ఐ భాస్కర్‌రావు తెలిపారు. సంఘటనాస్థలంలో పంచానామా నిర్వహించి కేసునమోదుచేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు జీఆర్‌పి ఎస్ఐ తెలిపారు. ఇరువురి మృతి రెండు కుటుంబాల్లో ఖమ్మంపాడు,మల్లారం గ్రామాలలో విషాధాన్ని నింపింది. మృతదేహాలను ఆర్‌కె రెస్క్యూటీం సభ్యులు రామకృష్ణ సహకారంతో మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఉద్యోగ విరమణ పొందిన అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌ను సన్మానించిన పోలీస్ కమీషనర్



క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 30, ప్రభాతవార్త : ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ కమీషనర్ కార్యలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏవో) యస్‌కె. అక్తరున్నీసాబేగంను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ... సుదీర్ఘ కాలంగా వివిధ హోదాలలో బాధ్యతాయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేనిసేవలు అందించి పోలీస్ శాఖ మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్‌మెంట్ తన వృత్తికే కాని వ్యక్తిత్వానికి కాదని, మీ విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు

ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐకు సన్మానం



ఉద్యోగ విరమణ పొందిన ఖమ్మం వన్‌టౌన్ ఏఎస్ఐ పి.సీతయ్యను పోలీస్ కమీషనర్ కార్యాలయం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు, ఏసీపీలు వెంకటేష్, సాంబరాజు, మల్లయ్య, ఆర్ఐ కామరాజు, సురేష్, శ్రీశైలం, మినిస్ట్రీయల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేపై అవగాహన సదస్సు

వలిగొండ ప్రభాతవార్త: ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన ఇంటింటి కుటుంబ సర్వేపై స్థానిక రైతు వేదికలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ పాల్గొని అధికారులతో మాట్లాడుతూ.. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయకులఅంశాలపై సర్వేపై సంబం ధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. నవంబర్‌లో జరిగే సర్వేకు అధికా రులు సిద్ధంగా ఉండాలని, అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### -ఇరువురికి తీవ్రగాయాలు



మధిర,అక్టోబర్30ప్రభాతవార్త: ద్విచక్రవాహనం పై వెళ్తున్న ముగ్గురిని ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిన సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం సాయంత్రం మండల పరిధిలోని దెందుకూరు శివారు ప్రాంతంలో ఈప్రమాదం జరిగింది. దెందుకూరు గ్రామానికి చెందిన మృతుడు బాజాసాయి(24), అతని సోదరుడు బాజాగోపి(27),వల్లా చందు(26)లతో కలిసి మధిర నుండి దెందుకూరు కు ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. ఈక్రమంలో గ్రామానికి సమీపంలోకి వస్తుండగా ఎదురుగా వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం వీరి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి వెళ్లిపోయింది. ఊహించని రీతిలో ఈప్రమాదం చోటుచేసుకోవడంతో సాయికి తలకు తీవ్రగాయాలయి అక్కడికక్కడే మృతిచెందగా, మిగిలిన ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి. ఆర్‌కె రెస్క్యూటీం, ప్రభుత్వ అంబులెన్స్ సహాయంతో మృతుడిని, క్షతగాత్రులను మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిని పరిక్షించిన వైద్యుడు మోదుగువెంకటేశ్వర్లు తీవ్రగాయాలైన చందును మెరుగైన వైద్యంకోసం ఖమ్మంకు రిఫర్‌చేసారు. మధిర రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు.

## సాంఘీక ఆర్థిక సర్వేపై శిక్షణ



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 : సాంఘీక ఆర్థిక సర్వేపై స్థానిక హనుమాన్ ఫంక్షన్‌హాలు నందు ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వరరావులు ఎన్యూమరేటర్లకు సర్వేపై శిక్షణ తరగతులు నిర్వహించి సర్వేపై అవగాహన కల్పించారు. మణుగూరు మండలంలో 176 ఎన్యూమరేషన్ బ్లాకులు ఏర్పాటుచేసినట్లు, రూరల్‌లో 106, అర్బన్‌లో 70 బ్లాకులు ఏర్పాటు చేసినట్లు, నవంబర్ 1, 2, 3 తేదీలలో ప్రతిఇంటి వివరాలు లిస్టింగ్ చేసి ఆ ఇండ్లకు బ్లాకు, ఇంటినెంబర్‌తో కూడిన స్టిక్కర్ వేయడం జరుగుతుందని తహశీల్దార్ రాఘవరెడ్డి తెలిపారు. నవంబర్ 6 నుంచి 18 వరకు 13రోజుల పాటు రోజుకు 10 ఇండ్ల చొప్పున బ్లాకుకు 150 ఇండ్ల చొప్పున సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్యూమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు ఆధార్ కార్డు, ధృవీకరణ పత్రాలు దగ్గర పెట్టుకొని సర్వే సిబ్బందికి సహకరించాలని, సర్వే సమయంలో డేటా ఎంట్రీ సమయంలో సమాచారాన్ని గోప్యంగా ఉంచి ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండల ప్రజలందరూ సర్వేకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అహ్మదుల్లా, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.




# కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

గురుకులం కళాశాలలో చదివే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఏ స్థాయిలో స్థిరపడిపోవాలో అనే గోల్‌ని ఎంచుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. బుధవారం కృష్ణసాగర్‌లోని గురుకులం కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని డార్మెంటరీ, డైనింగ్‌హాల్, వంటగదిని, పరిసరాలు, తరగతి గదులు, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కళాశాలలో విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై కళాశాలలో విద్యాబోధన సక్రమంగా జరుగుతున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో విద్యార్థులకు నైపుణ్యాలు పెంచేందుకు జరుగుతున్న క్విజ్ పోటీలు పెట్టడం వలన దాని వున్న ప్రతిభ నైపుణ్యాలు ఎంతవరకు ఉన్నాయో



తెలుసుకోవచ్చని, కళాశాలలో విద్యార్థులకు మెనో ప్రకారం సమయానుకూలంగా పుష్టికరమైన భోజనం అందించడంతో పాటు ఉదయం, సాయంత్రం ప్రత్యేకంగా తరగతులు నిర్వహించాలని, విద్యతోపాటు తప్పనిసరిగా విద్యార్థులకు ఇష్టమైన క్రీడలలో తర్ఫీదు ఇవ్వాలని అన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా అధ్యాపకులు బోధించే పాఠ్యాంశాలను ప్రత్యేక శ్రద్ధతో విని ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. అనంతరం అధ్యాపకులు విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. చదువు పట్ల మాత్రం నిర్లక్ష్యం చేయకూడదని, అలాగే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఎటువంటి మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల వంటివి తీసుకోకూడదని తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదివి అనుకున్నది సాధించాలని అన్నారు. అనంతరం కళాశాల పరిసరాలను పరిశీలించి మిషన్ భగీరథ నీరు వృధాగా పోవడంతో దానిని వెంటనే మరమ్మత్తులు చేయించాలని, అలాగే కళాశాలలోఏమైనా చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే చేయించుకోవాలని, చలికాలం వస్తున్నందున విషపూరితమైన క్రిమికీటకాలు సంచరించే అవకాశం ఉందని, పిల్లలు రాత్రిపూట ఎవరు బయటకు రాకుండా చూడాలని సిబ్బంది సూచించారు. కళాశాల అధ్యాపకులు అశోక్‌కుమార్, విజయబాబు, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ఆకాంక్షించారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు ఐటీసీ పీఎస్‌పీడీ సహకారంతో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం కళాశాల ల్యాబ్‌ను, వివిధ విభాగాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ... నేను కూడా డిగ్రీ ఇదే కళాశాలలో చదువుకుని వైద్యుడిని అయ్యాయని, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రజాప్రతినిధిని అయ్యాయని విద్యార్థులకు తెలియజేశారు. తాను చిన్నతనంలో ఎన్నో ఆటుపోట్లు వచ్చినా విద్యను వదలలేదని, అదేవిధంగా విద్యార్థులకు కూడా విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఐటీసీ పంపిణీ చేసిన నోట్‌పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అట్టి సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ స్వచ్ఛంద సంఘ సేవకుడు బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.కే.జాన్‌మిల్టన్, ఐటీసీ మేనేజర్ చెంగల్‌రావు, మండల నాయకులు రత్నం రామాకంత్, నర్రా రాము, భీమవరపు వెంకట్‌రెడ్డి, చేగొండి శ్రీనివాస్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, ఉపాధ్యాయులు కామేశ్వర రావు, బాలయోగి, గిరిప్రసాద్, ఏ.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటికి కుటుంబ సర్వేపై దుమ్ముగూడెం మండలంలోని ఎన్యూమరేటర్‌లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. మండల పరిధిలోని నడికుడి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న వివిఆర్ ఫంక్షన్ హాల్‌లో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ అధ్యక్షతన ఎన్యూమరేటర్‌లకు సర్వేపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల కుటుంబ సర్వేను చేసే విధానంపై అవగాహన కల్పించారు. శాసనసభ తీర్మానం, ప్రభుత్వ ఉత్తర్వుల గురించి ఇంటింటి సర్వే ఉద్దేశం, ఎన్యూమరేటర్‌ల గుర్తింపు, ఈబీ మ్యాప్‌లు తయారీ, బ్లాక్ ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తించి కుటుంబ నెంబర్ కేటాయించడం, 1వ తారీకు నుండి 15వ తారీకు వరకు రోజుకు 10 కుటుంబాలు సర్వే చేయడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం తహసిల్దార్ అవగాహన కల్పిస్తూ.. సర్వేలోని 56 కాలల పూర్తిగా సమగ్రంగా సమాచారం నింపాలని, ప్రతి కాలనికి సంబంధించి కోడ్ వేయాలని, పలు సూచనలను, సలహాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రామకృష్ణ, హెచ్ఎం ఎస్.రత్నకర్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం డి.శ్రీనివాస్, పలువురు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ వైద్యులు జయభారతి,పవన్‌లకు మాతృవియోగం

**-నివాళులు అర్పించిన స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

**-సంతాపం తెలియజేసిన పట్టణ వైద్యులు, ప్రముఖులు**

భద్రాచలం,ప్రభాతవార్త :






భద్రాచలం పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా దశాబ్ద కాలంగా జయభారతి ఆసుపత్రిని నెలకొల్పి ప్రజలకు వైద్య సేవలం దిస్తున్న డా.జయభారతి, డా.పవన్ కుమా ర్, డా.సూర్య ప్రకాష్‌ల మాతృమూర్తి వద్ది రామసుబ్బమ్మ(80) బుధవారం అనారోగ్యం సమస్య లతో పరమవధించారు. భద్రాచలంలో సంఘ సంస్కర్తగా, ఆపన్నహస్తంగా పేరొందిన జయభారతి ఆసుపత్రి యజమానులు అయిన డా.జీ.వీ.వీ.సుదర్శన్‌రావు అత్తయ్య మరణవార్త తెలియగానే పట్టణంలోని ఐఎంఏ సభ్యులు, పట్టణ ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు, స్థానిక ఎమ్మెల్యే హుటాహుటిన పార్థివదేహం వద్దకు చేరుకుని నివాళులు అర్పించారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో తన కడుపున పుట్టిన ముగ్గురు పిల్లలను వైద్య వృత్తిలో తీర్చిదిద్దారు.నేడు భద్రాచలంలో రామసుబ్బమ్మ పిల్లలైన డా.జయభారతి, డా.సూర్యప్రకాష్, డా.పవన్‌కుమార్‌లు వైద్యులుగా రాణిస్తూ మెరుగైన వైద్యసేవలందిస్తూ మన్యం వాసుల మన్ననలను పొందుతున్నారు. కుటుంబసభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. నిత్యం కలగొలుపు తనంతో పట్టణ వాసులను ఆప్యాయంగా పలకరించే రామసుబ్బమ్మ ఇక లేరని వార్తతో భద్రాచలం పట్టణమంతా విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :

2024 -2025 విద్యా సంవత్సరమునకు గాను ఖమ్మం రీజియన్ గల గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన నియామకం కొరకు ఈ నెల 18 నుంచి 25 వరకు అర్హులైన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులను స్వీకరించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి అప్లై చేసిన అభ్యర్థుల యొక్క తాత్కాలిక ప్రొవిజినల్ జాబితాను ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ వారి కార్యాలయం ఐటిడిఏ భద్రాచలం వద్ద నోటీస్ బోర్డులో ప్రదర్శితమైనదని ఆయన అన్నారు. కావున ధరఖాస్తు చేసిన అభ్యర్థులు ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తేదీ 01.11.2024 నుంచి 02.11.2024 వరకు ప్రాంతీయ సమన్వయాధికారి, ఖమ్మం రీజియన్ వారి కార్యాలయం వద్ద కార్యాలయ పనివేళల్లో మాత్రమే తమ అభ్యంతరాలను సమర్పించాలని, ఇట్టి విషయాన్ని ధరఖాస్తు చేసిన అభ్యర్థులు గమనించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## చెడుపై విజయం ఎప్పుడు మంచిదే

**-క్రాంతి విద్యాలయంలో ముందస్తు దీపావళి వేడుకలు**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలంలో క్రాంతి విద్యాలయంలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సమత శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. దీపావళి చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ అని అన్నారు. నరకాసురుని వధించి మనందరి జీవితాల్లో వెలుగులు నింపిన సభ్యభామ శౌర్యానికి, ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సాంబలక్ష్మి, ప్రైమరీ ఇంచార్జ్ భవాని, అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::

మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామంలో అయ్యప్పస్వామి దీక్ష స్వాములకు జక్కిరెడ్డి మల్లారెడ్డి ఇంటి వద్ద ఘనంగా అన్నదాన్న కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అయ్యప్పస్వామి పటానికి దండ వేసి పూజలు నిర్వహించి భజనలు చేశారు. అనంతరం దీక్ష స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి కందుకూరి నాగేంద్రం మాట్లాడుతూ .. మండల కాలంలో అయ్యప్ప మాల ధరించి 41 రోజులు దీక్షలు నిర్వహించి అనంతరం ఇరుముడి కట్టుకుని శబరిమల అయ్యప్పస్వామి సన్నిధానానికి దీక్ష స్వాములు చేరుకుని ఇరుముడి అప్పజెప్పి దర్శించుకుంటారు. ఈ 41 రోజులలో అయ్యప్పదీక్ష స్వాములు పూజలు. పడిపూజలు, అన్నదాన కార్యక్రమాలు, పీఠాలు నిర్వహించి నిత్యం అయ్యప్ప స్వామి పూజలు నిర్వహిస్తూ ఘనంగా కొలుస్తారు. గురుస్వామి ఆశీస్సులతో కొత్తగా మాలేసుకున్న కన్నె స్వాములు ఆశీస్సులు తీసుకుని చెప్పుతూ అయ్యప్పను కొలుస్తారు. అయ్యప్పస్వామి దీక్ష స్వాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి రామకృష్ణను సన్మానించిన డీఎంహెచ్‌వో



కొత్తగూడెం, అక్టోబర్ 30 - ప్రభాతవార్త: పదవీ విరమణ పొందిన అనంతరం శేష జీవితం ఆనందంగా గడపాలని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ అన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన రామకృష్ణ దంపతులను ఆయన సన్మానించారు. ప్రతీ ఉద్యోగికి ఒక రోజు పదవీ విరమణ ఒక మైలు రాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సుకృత, డాక్టర్ బాలాజీ, డాక్టర్ స్పందన, డాక్టర్ మధువన్, డిప్యూటీ డెమో ఫ్రైజ్ మొహియుద్దీన్, సుదర్శన్, చింగోజీ రతన్‌రాజ్‌లు పాల్గొన్నారు.

## స్వచ్ఛ కార్మికులకు సీపీఐ, ఏఐటీయూసీ అండగా ఉంటుంది




కొత్తగూడెం, అక్టోబర్ 30 - ప్రభాతవార్త: పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న స్వచ్ఛ ఆటో కార్మికులకు సీపీఐ, ఏఐటీయూఈసీ అండగా ఉంటుందని, వేతనాలకు సంబంధించిన సమస్యను త్వరలో పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని కృషి చేస్తున్నారని జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. స్థానిక శేషగిరిభవన్‌లో బుధవారం జరిగిన పాల్వంచ మున్సిపల్ స్వచ్ఛ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం, ఇల్లెందు మున్సిపాలిటీల్లో ఆయా మున్సిపల్ శాఖల నుంచి వేతనాలు చెల్లిస్తుండగా పాల్వంచ మున్సిపాలిటీలో అందుకు భిన్నంగా కుటుంబ యజమానుల నుంచి డబ్బులు వసూలు చేసుకోవాలనే నిబంధనల వల్ల కార్మికులు నష్టపోతున్నారని, కుటుంబ యజమానుల నుంచి కార్మికులు చీదరింపులకు గురవుతున్నారని, మున్సిపల్ శాఖ ద్వారా వేతనాలు చెల్లించేందుకు ఎమ్మెల్యే ఇప్పటికే కలెక్టర్, మున్సిపల్ శాఖా మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారని, త్వరలోనే పరిష్కరిస్తారన్నారు. కంచర్ల జమలయ్య, పాటి మోహన్, నాగరాజు, బాలాజీ, పాషా, హుస్సేన్‌లు పాల్గొన్నారు.

## శ్రీరాముల సదానందంకు సన్మానం



రుద్రంపూర్, అక్టోబర్ 30 - ప్రభాతవార్త: ఏరియా జీఎం కార్యాలయంలో ఈ నెల 31వ తేదీన పదవీ విరమణ పొందుతున్న డీజీఎం సర్వే శ్రీరాముల సదానందంను ఏరియా జీఎం శాలెంరాజు సన్మానించారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువ కప్పి సత్కరించారు. ఆయన సంస్థలో 1989 సంవత్సరంలో సర్వేయర్‌గా నియమితులై వివిధ పదోన్నతులు పొందుతూ డీజీఎం సర్వేగా ఉద్యోగ విరమణ చేశారని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నుంచి మల్లికార్జున్‌రావు, ఐఎన్‌టీయూసీ నుంచి ఎండీ రజాక్, జీఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ సాగర్, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, ఏజీఎం హనా సుమలత, డీజీఎం శివకేశవరావు, సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, అధికారులు శేషశ్రీ, తోట సత్యనారాయణలు పాల్గొన్నారు.

## అమరవీరుల వర్ధంతి సభలను జరపండి



చండ్రుగొండ, అక్టోబర్ 30 - ప్రభాతవార్త: వచ్చే నెల 1 నుంచి 9వ తేదీ వరకు గ్రామ గ్రామన అమరవీరుల వర్ధంతి సభలను జరపండని న్యూడెమోక్రసీ పిలుపు చండ్రుగొండ మండల కేంద్రంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి వరికోటి వెంకటరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకుడు ఉమర్ అన్నారు. సీపీఐఎంఎల్ పార్టీలు ఏర్పడ్డ తర్వాత చంద్ర పుల్లారెడ్డి తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, వల్ల వెంకటయ్య, పొట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, రవన్న, మునిమి అమరవీరులు పూనం లింగన్న చెలమన్న ఇంకా ఎందరో విప్లవకారులు భూమి కోసం, భుక్తి కోసం ప్రజల పక్షాన పోరాడి వారి నిండు ప్రాణాలను బలిదానాలు చేశారని, వారి ఆశయ సాధన కోసం పోరాడి అమరులైన అన్నలందరికీ విప్లవ జోహార్లు తెలిపారు. ఈ సమావేశంలో సవ్వళ్ల ఆదినారాయణ, మారుతి రాఘవులు, బత్తుల నాగరాజు, మల్లయ్య, కారం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీనారాయణస్వామి కల్యాణం



చండ్రుగొండ, అక్టోబర్ 30 - ప్రభాతవార్త: మండల కేంద్రమైన చండ్రుగొండలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కల్యాణం బుధవారం వైభవంగా జరిపించారు. స్థానిక ప్రధాన పూజారి పీవీఆర్‌కే మూర్తి ఆధ్వర్యంలో పండితులు వేద మంత్రోచ్ఛరణలతో కనుల విందుగా సాగింది. సంకా కృపాకర్, కుక్కడపు నరసింహారావు, కుక్కడపు రామారావులు పీటలపూ కూర్చొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ దారా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు కటౌట్లు

### - రేడియం స్టిక్కరింగ్‌కారుతో ప్రమాద హెచ్చరిక

చండ్రుగొండ, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:



మండల కేంద్ర శివారు అయ్యన్నపాలెంలో జాతీయ రహదారి మలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. తరచూ జరుగుతున్న ప్రమాదాలతో అనేక మంది మృత్యువాత పడగా మరికొంత మంది క్షతగాత్రులుగా మిగిలిపోయారు. ఇటీవల ఓ లారీ బోల్తాపడి డ్రైవర్ అక్కడికక్కడే మరణించాడు. ఈ క్రమంలో ఎస్సై స్వప్న ఆధ్వర్యంలో పోలీసులు వినూత్నంగా ఆలోచించారు. ఈ ఆలోచనను ఆచరణలో భాగంగానే రేడియం స్టిక్కరింగ్‌తో ఉన్న ఓ కారు, ఓ కానిస్టేబుల్ నిల్చున్నట్లు కటౌట్లను బుధవారం ఏర్పాటు చేశారు.

## చోరీ సొత్తు కొంటే చర్యలుంటాయి


చండ్రుగొండ, అక్టోబర్ 30 - ప్రభాతవార్త: చోరీ సొత్తు కొనుగోలు చేస్తే చట్టపర చర్యలు తీసుకుంటామని ఎస్సై గుంజి స్వప్న స్క్రాబ్ షాపుల యజమానులకు హెచ్చరించారు. బుధవారం ఆమె సిబ్బందితో కలిసి పాత ఇనుప షాపులను తనిఖీ చేశారు. దొంగిలించిన ఇనుము, ఇతర సామాగ్రి తీసుకొచ్చే వారి సమాచారం ఇవ్వాలని, పోలీసుల సూచనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రజలకు, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దీపావళి పండుగను పేద, ధనిక, పేద, వయస్సు తారతమ్యం లేకుండా జరుపుకునే విజయోత్సవ పండుగ దీపావళి అని, పేదలకు సాయం చేసి వారిని పండుగ సంతోషంలో భాగస్వామ్యం చేయాలని కోరారు. ప్రతీ కుటుంబంలో నూతన వెలుగులు నింపాలని, ప్రతీ ఒక్కరూ ఆయురారోగ్యంతో జీవితం గడపాలని కూనంనేని ఆకాంక్షించారు.

## ప్లకార్డులతో న్యాయవాదుల నిరసన



కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 30 - ప్రభాతవార్త: ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ జిల్లా న్యాయస్థానాల్లో పోలీసులు, అర్ధ సైనిక బలగాలు ప్రవేశించి న్యాయవాదులపై విచక్షణా రహితంగా దాడి చేసి గాయపర్చిన లాఠీ చార్జి చేసేందుకు నిరసనగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. న్యాయవాదులపై పోలీసులు విచక్షణా రహితంగా జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, రవిచంద్ర, దూదిపాల రవికుమార్, సాధిక్‌పాషాలు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యాయపరమైన సలహాలతో వారికి తగు న్యాయం చేయాలి

### - పారా లీగల్ వలంటీర్లుగా పనిచేసేందుకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:




ప్రజలకు న్యాయపరమైన సలహాలతో పాటు వారికి తగు న్యాయం చేయాలని అనే ఆలోచన ఉన్న ఔత్సాహికులు (టీచర్స్, రిటైర్డ్ టీచర్స్, రిటైర్డ్ ప్రభుత్వ సర్వెంట్స్, సీనియర్ సిటిజన్స్, ఎంఎస్ డబ్ల్యూ స్టూడెంట్స్, టీచర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, డాక్టర్లు, ఫిజిషియన్స్, లా స్టూడెంట్లు, సేవా దృక్పదం కలిగిన ఎన్‌జీవోస్, మైత్రి సంఘం సభ్యులు, డ్వాక్రా మహిళలు) పారా లీగల్ వలంటీర్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జడ్జి భానుమతిలు కోరారు. నవంబర్ 20వ తేదీ లోపు ఆసక్తి ఉన్న వారు బయోడేటా, గుర్తింపు కార్డు, రెండు స్టాంపు సైజ్ ఫోటోలు, సంబంధిత పత్రాలను జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలని కోరారు.

## సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణ



*ములకలపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*
మండల కేంద్రం ములకలపల్లిలో గల రైతువేదికలో సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ఇంటింటా కుటుంబ సర్వేపై శిక్షణి ఇచ్చారు. ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత సమయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం మండలంలో సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార క్రమంలో తహశీల్దార్ జి పుల్లారావు, ఎంపిఓ లక్ష్మయ్య, ఎఎస్ఓ దుర్గారావు, ట్రైనర్స్ జి శంకర్, ఏసు, దుర్గాప్రసాద్, అంగన్‌వాడీ టీచర్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలి

*మహబూబాబాద్ రూరల్,అక్టోబర్30,ప్రభాతవార్త:*
జిల్లాకేంద్రంలోని స్థానిక గాదెరుక్మారెడ్డి మెమోరియల్ స్కూల్లో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా బుధవారం దీపావళి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్‌లు రీనా గోపికృష్ణ, రజిత, మాధవ్, కమ్మగాని కృష్ణమూర్తిలు మాట్లాడుతూ కాలుష్యరహిత దీపావళిని జరుపుకోవాలన్నారు. టపాసులు కాల్చడం ద్వారా కాలుష్యం ఏర్పడుతుందని ఒక్కోసారి ప్రమాధాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎవరికి ఇబ్బందులు



కలుగకుండా కలుష్యరహిత దీపావళి జరుపుకోవాలని అన్నారు. పాఠశాల ఉపాద్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రివ్యూ మీటింగ్‌కు మండల కాంగ్రెస్ నాయకులు

*గార్ల, అక్టోబర్30 ప్రభాతవార్త:*
హైదరాబాద్ గాంధిభవన్‌లో బుధవారం నిర్వహించిన కులగణన రివ్యూ మీటింగ్‌కు గార్ల మండలం నుండి మండల కాంగ్రెస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు, మండల కార్యనిర్వహక అద్యక్షులు మండా రాముగౌడ్ బయలుదేరి సమావేశంలో పాల్గొన్నారు. కులగణన రివ్యూ మీటింగ్ అనంతరం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,లను వారు మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి శాలువాలు, పూలమాలలతో సత్కరించినట్లు వారు పేర్కొన్నారు. ఉపాద్యాయసంఘాల నాయకులు అజ్మిర శంకర్ నాయక్,లు ఉన్నారు.

## వైద్య రంగానికి పెద్దపీట

*మరిపెడ,అక్టోబర్30,ప్రభాతవార్త:*
తెలంగాణ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. బుధవారం వీరారం గ్రామంలో సిఎంఆర్ఎఫ్

## ముగిసిన శ్రీశ్రీశ్రీ రాజశ్యామలాంబ దేవి శతచండీ సహిత మహాయాగం



*పాల్వంచ, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:*
యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశ అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కమలాహ్యారీస్ అత్యధిక మెజార్టీతో గెలవాలని, భారతీయమూలాలు కలిగిన మహిళగా, మొక్కవోని ధైర్యంతో ఎన్నికల బరిలో ఉన్నందున శ్యామలా గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేసన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా సురేష్‌రెడ్డి ఆమెపై అభిమానంతో శ్రీశ్రీశ్రీ రాజశ్యామలాంబ దేవీ మాలమంత్ర జపయజ్ఞం పూర్వక శతచండీ సహిత మహా యాగం వేద పండితులచే ఈ నెల 20 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించారు. బుధవారం జరిగిన పూర్ణాహుతితో ఈ కార్యక్రమం పరిసమాప్తమైంది. 50 మంది వేద పండితులు పాల్గొని ఈ యాగాన్ని జరిపించారు.

## విద్యుత్ వినియోగదారులకు టోల్‌ఫ్రీ సేవలు మరింత విస్తృతం

***- ప్రజలకు 24/7 అందుబాటులో టోల్‌ఫ్రీ నంబర్***
***- సాంకేతికతను జోడించి సత్వర ఫిర్యాదుల పరిష్కారం***
***- ఫిర్యాదులకై 1912 సంప్రదించండి***

*కొత్తగూడెం, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:*
టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించే క్రమంలో టోల్‌ఫ్రీ సేవలను మరింత విస్తృత పర్చామని సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తెలిపారు. కార్పోరేట్ కార్యాలయం నుంచి టోల్‌ఫ్రీ సేవలు నిర్వహించబడుతున్నాని, ఈ సేవలను విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సాంకేతికతను జోడించి సిబ్బందిని పెంచి టోల్‌ఫ్రీ సేవలను మరింత పటిష్ట పర్చామని, టోల్‌ఫ్రీ నంబర్ 1912 అని తెలిపారు. ప్రతీ ట్రాన్స్‌ఫార్మర్‌పై టోల్‌ఫ్రీ నంబర్ 1912ను ముద్రిస్తున్నామని అన్నారు. ప్రజల్లోకి విస్తృతంగా ఈ టోల్‌ఫ్రీ నంబర్‌ను తీసుకెళ్తున్నామని, ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్, విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా, బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, విద్యుత్ మీటర్ల మార్పు, అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరు సంబంధిత పేరు మార్పు, కేటగిరి మార్పు, లోడ్ మార్పు తదితర సమస్యల కోసం ఈ సేవలు పొందాలని కోరారు.

## లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌కు తనిఖీ చేసిన డీఎస్పీ



*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:*
వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి కేసుల నమోదు, వాటి స్థితిగతులను తెలుసుకొని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రిని తనిఖీ చేసి సిబ్బంది కవాతు నైపున్యాన్ని పరిశీలించారు.

## మరిపెడ మున్సిపల్ కమిషనర్‌గా నరేష్‌రెడ్డి

*మరిపెడ,అక్టోబర్30,ప్రభాతవార్త:*
మరిపెడ నూతన మున్సిపల్ కమిషనర్‌గా కంచర్ల నరేష్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన వెంకటస్వామి డోర్నకల్ మున్సిపాలిటికి బదిలీ కాగా అక్కడ పనిచేసిన నరేష్‌రెడ్డి బదిలీపై మరిపెడకు వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటి అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాద్యమన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:*



రాష్ట్ర మైనార్టీ నాయకుడు, కొత్తగూడెం ఉర్దూఘర్ చైర్మన్ నయీంఖురేషి నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపాల మెరుపులతో లక్ష్మీ పూజ ఆరాధనతో పరమ పవిత్రమైన ఈ దీపాల పండుగ అందరి జీవితంలో కొత్త వెలుగులు తీసుకొని రావాలని, అందులేని ఆనందంగా, శ్రేయస్సు, ఆరోగ్యం, సంపదలతో వర్ధిల్లాలని, పండుగను సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ముందస్తు జాగ్రత్తలే ప్రమాద నివారణ చర్యలు...

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:*
దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర పౌరులందరికీ 108 ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ శుభాకాంక్షలు తెలియజసింది. ఈ పండుగను దేశం మొత్తం చాలా సంతోషాల మధ్య ఆనందరంగా జరుపుకుంటారని, ఇంకా దీపావళి రోజున దేశం అంతా ప్రకాశిస్తుందని, దీపావళిని కాంతి పండుగ అంటారు. ఈ కాంతి పండుగ కొన్నిసార్లు మన నిర్లక్ష్యం, అజాగ్రత్త వల్ల మనకు చీకటిగా మారే ప్రమాదం ఉందని తెలిపారు.

– ఇవి జాగ్రత్తలు
1. టపాసులు ఇంటికి బయట దూరంగా పేల్చాలి
2. ధ్వని అధికంగా వచ్చే టపాసులు కాల్చకపోవడం ఎంతో మేలు
3. టపాసులు పేలుస్తున్నప్పుడు శరీరానికి వదులుగా ఉండే నూలు దుస్తులు ధరించాలి
4. కాళ్లకు తప్పనిసరిగా చెప్పులు ధరించాలి
5. చిన్న పిల్లలు టపాసులు పేల్చ సమయం పెద్దలు పక్కనే ఉండాలి
6. కంటి అద్దాలు, మాస్కులు ధరించాలి
7. చేతులతో టపాసులు పేల్చకూడదు.

## బీఆర్ఎస్ నాయకుల సంబురాలు





*పాల్వంచ, అక్టోబర్ 30 - ప్రభాతవార్త:*
కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.18,500 కోట్లు భారాన్ని బలవంతంగా రుద్దే ప్రయత్నాన్ని ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున ఈఆర్‌సీ ఎదుట ప్రజల గొంతుక వినిపించి విద్యుత్ ఛార్జీల పెంపును నిలుపుదల చేయించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహఖ అధ్యక్షుడు కేటీఆర్, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావుల పిలుపు మేరకు పాల్వంచ పట్టణం బీఆర్ఎస్ అధ్యక్షుడు మంతజురి రాజుగౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్‌ల ఆధ్వర్యంలో పాల్వంచలోని అంబేద్కర్ సెంటర్‌లో విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ కుటీల ప్రయత్నాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం విఫలం చేసి విజయం సాధించిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు , ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సింధు తపస్వీ, కొత్తచెరువు హర్షవర్ధన్, సంగ్లోత్ రంజిత్, మారుమూల కిరణ్, పూజాల ప్రసాద్, అఖిల్ మహర్షి, లోహిత్‌సాయి, ముత్తినేని గోకుల్, గండికోట సురేష్; ఆలీ, సాయికిరణ్, భరత్‌సాయిలు పాల్గొన్నారు.

## డిప్యూటి తహశీల్దారు మరణం

*మహబూబాబాద్,అక్టోబర్30,ప్రభాతవార్త:*
జనగామ డిప్యూటి తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న డి.నవీన్ బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సింగు రమేష్ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## మాలల పాదయాత్రను విజయవంతం చేయాలి

*మరిపెడ,అక్టోబర్30,ప్రభాతవార్త:*

మతోన్మాద బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలాగా న్యాయస్థానాలను చేతుల్లోకి తీసుకొని దళితులను విచ్చనం చేసే కుట్రలు చేస్తుందని జాతీయ మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ మండిపడ్డారు. బుధవారం మరిపెడ మండలంలోని స్థానిక విశ్రాంతి భవన్‌లో మాలల మహాపాదయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు గుమ్మడి ప్రభాకర్‌తో కలసి వారు మాట్లాడు తూ దళితులను విచ్చినం చేసే కుట్రలను తిప్పికొట్టాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సిలను వర్గీకరణ చేయవద్దని డిమాండ్ చేశారు. ఎస్సిల వర్గీకరణను వ్యతిరేకిస్తూ జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మాలల మహాపాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నేటి నుండి జిల్లాలో మూడు రోజులపాటు పాదయాత్ర కొనసాగుతుందని మాలల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చందా శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు అశోక్, మెరుగు సంజీవ, సంజీవరావు, నాయకులు ఏసుదాసు, వెంకన్న, వీరన్న, రమేష్, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## నిందితుని అరెస్ట్

*కురవి,అక్టోబర్30,ప్రభాతవార్త:*

గత రెండు సంవత్సరాల క్రితం పొలంపల్లి తండాకు చెందిన శంకర్ మండలంలోని వివిధ గ్రామాల రైతుల వద్ద రూ.26లక్షలు విలువచేసే వడ్లు కొని ఉడాయించాడు. దీంతో బట్టు లచ్చు అనే వ్యక్తి అతనిపై పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. ఇతర రాష్ట్రంలో తలదాచుకున్నాడని తెలుసుకున్న పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న అశోక్ లేలాండ్ వాహనాన్ని జప్తు చేశారు. గత రెండు సంవత్సరాలుగా తప్పించికొని తిరుగుతున్న బాదావత్ శంకర్‌ని అరెస్ట్ చేసిన కురవి పోలీసులను, తండావాసులను అభినందించడంతో పాటు రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కేసును చేదించిన ఎస్సై గంద్రాతి సతీష్, పోలీస్ సిబ్బంది ఉపేందర్, రమేష్‌లను మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, రూరల్ సిఐ సర్వయ్య అభినందించారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



*ముదిగొండ అక్టోబర్ 30, ప్రభాతవార్త :*

ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను వెంటనే అమలు చేయాలని ముదిగొండ మండల ఐద్వా మహిళా సంఘం అధ్యక్షురాలు మందరపు పద్మ, కార్యదర్శి కోలేటి అరుణ అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు మహాలక్ష్మీ పథకం కింద నెలకు రూ.2500, వితంతు, వృద్ధాప్యం, ఒంటరి మహిళ పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఇంతవరకు పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇల్లు లేని మహిళలకు ఇల్లు, వడ్డీ లేని రుణం ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం 33 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ సునీతా ఎలెజిబెత్, ఎంపీడీవో శ్రీధర్ స్వామికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మహిళ సంఘం నాయకురాలు కందుల సుజాత , రేణాకాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

*గుండాల ప్రభాతవార్త:*

మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో బుధవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ - వైద్యశాఖ ప్రజలకు సేవా దృక్పదంతో పనిచేయాలి

-విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించే సిబ్బందిపట్ల కఠినంగా వ్యవహరించాలి

-ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరుకావాలి

-ప్రతి ఆసుపత్రి వద్ద హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలి -వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

*ఖమ్మం,అక్టోబర్ 30, ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో విశ్వాసం కల్పించాలని ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యశాఖ సేవా దృక్పదంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యఆరోగ్యశాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి సమావేశం నిర్వహించారు. సివిల్ ఇన్‌ఫ్రా, వైద్యశాఖ సిబ్బంది హాజరు నమోదు, వైద్య కళాశాలలో ఔట్‌సోర్సింగ్ నియామకాల ప్రక్రియ డ్రగ్స్ నిల్వల సద్వినియోగం, ఆసుపత్రుల నిధుల వినియోగం మొదలగు వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన, స్పందించే విధానం చాలా దారుణంగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే స్పృహ లేకపోతే పనిచేయవద్దన్నారు. పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పదంతో పనిచేయడం వైద్యశాఖలో చాలా అవసరమని ఇది లేకుండా ఎంత మౌళిక వసతులు కల్పించిన ప్రజల్లో విశ్వాసం కల్పించలేమన్నారు. జిల్లాలో పిహెచ్‌సి, సబ్ సెంటర్, జనరల్ ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు ఎంసిహెచ్‌లలో పనిచేసే వైద్య సిబ్బంది, ఇతర సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం



పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరుకావాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి షోకాజ్ నోటిసులు జారీ చేయాలని, అనుమతి లేకుడా తీసుకున్న సెలవులకు జీతం కట్ చేయాలని అయినప్పటికి పద్ధతి మార్చుకోకపోతే మెడికల్ కౌన్సిల్‌కు రాయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, ఆప్తామాలజిస్ట్, డెంటిస్ట్, పిడియాట్రీషియన్, ఈఎన్‌టి, గైనిక్, డర్మటాలజీ విభాగాలలో వైద్యుల పనితీరు నిరంతరం పర్యవేక్షిస్తూ ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ప్రతిరోజు ఆసుపత్రికి వైద్యులు ఎప్పుడు వస్తున్నారు డ్యూటీ వదిలి ఎప్పుడు వెళ్తున్నారు వంటి వివరాలు బయోమెట్రిక్ అటెండెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే వారం రోజుల్లో ప్రతి ఆసుపత్రిలోని ఫార్మసి వద్ద అందుబాటులో ఉన్న మందుల వివరాలు ప్రదర్శించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడ మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు. ఆసుపత్రులలో వైద్యుల రూమ్ వద్ద ఆ డాక్టర్ రౌండ్‌లకు ఎప్పుడు వెళ్తారో టైమింగ్ రాసి పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఆసుపత్రి దగ్గర హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని దీనికి ఆరోగ్య మిత్ర సేవలు వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మంలో నియోజకవర్గాల వారీగా ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన క్రింద మొత్తం 23 పనులు మంజూరుకాగా 2 పూర్తి చేశామని, 15 పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో 4ఎస్‌టిపిల నిర్మాణం పనులు నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత షెడ్యూల్‌లోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలోని జనరల్ ఆసుపత్రి, ఎంసిహెచ్, డ్రైనేజి వ్యవస్థను బలోపేతం చేయాలని, ఆసుపత్రిలో ఎన్ని టాయిలెట్స్ ఉన్నాయి, వాటి ఔట్‌లెట్ ఎంత మొదలగు వివరాలు పరిశీలిస్తూ ఎఫ్‌ఎస్‌టిపి నిర్మాణం జరగాలన్నారు.

ఈ సమావేశంలో ఖమ్మం వైద్యకళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్.రాజేశ్వర్‌రావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కిరణ్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.సుబ్బారావు, డిసిహెచ్‌ఎస్ సూపరింటెండెంట్ డా.కె.రాజశేఖర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## రాంబాబు సేవలు ప్రశంసనీయం



*మధిరరూరల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:*

మధిర అగ్నిమాపక కేంద్రంలో ఎల్‌ఎఫ్‌గా రాంబాబు చేసిన సేవలను ప్రశంసనీయమని జిల్లా డీఎఫ్‌వో బి.అజయ్‌కుమార్ పేర్కొన్నారు. రాంబాబు బుధవారం పదవీవిరమణ సందర్భంగా జరిగిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాంబాబు దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎఫ్‌వో ఎస్.శ్రీనాథ్, మధిర అగ్నిమాపక కేంద్రం అధికారి టి.బాలకృష్ణ, ఎంఈవో వై.ప్రభాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు పాల్గొన్నారు.రాంబాబు దంపతులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులుఅగ్నిమాపక కేంద్రంలో ఎల్‌ఎఫ్‌గా పనిచేసి బుధవారం పదవీ విరమణ చేసిన రాంబాబు దంపతులను కాంగ్రెస్ నాయకులు పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు. చిలుకూరు గ్రామానికి చెందిన రాంబాబు అగ్నిమాపకశాఖలో విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, బాలూనాయక్, ఆదిమూలం శ్రీనివాస్, యర్రగుంట రమేష్, చావలి రామరాజు, రావిరాల సత్యనారాయణ, పర్మి బెంజిమెన్, బండారు మల్లిఖార్జున్‌రావు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ సంబరాలు



*మధిరరూరల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రజలపై రూ.18500కోట్ల విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపకుండా బీఆర్ఎస్ పార్టీ చేసిన పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపుదల ఆపినందుకుగానూనియోజకవర్గ కేంద్రమైన మధిరలోని అంబేద్కర్‌సెంటర్ నందు బుధవారం సంబరాలను మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కమల్‌రాజ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వారిపై భారం మోపాలని చూసిన ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ యొక్క కుట్రను పసిగట్టి కేసీఆర్ చేసిన హెచ్చరికలకు విద్యుత్‌ఛార్జీలను పెంచకుండా వెనక్కు తగ్గారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, అరిగె శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, చావా వేణు, కూనా నరేందర్‌రెడ్డి, వీరారెడ్డి, కురేష్, చారి, పరిశ శ్రీనివాసరావు, మురళీ, వేల్పుల శివ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించండి

*ఎర్రుపాలెం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:*

స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీబుధవారం సందర్శించింది. ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం దరఖాస్తు ఫారం అందించి నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మరోసారి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనుమోలు కోటేశ్వరరావు, కంచర్ల శ్రీనివాసరావు, వెంకటకృష్ణ, నంద్రు వెంకటేశ్వరరావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి: కలెక్టర్

కొత్తగూడెం, అక్టోబర్ 30 – ప్రభాతవార్త:

జిల్లాలోని ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య దీపావళి పండుగను జరుపుకోవాలని, ఈ పండుగ ప్రజల జీవితాల్లో మంచిని తీసుకొనిరావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకాంక్షించారు. గురువారం దీపావళి పండుగను పురస్కరించుకొని జిల్లాలోని ప్రజలకు కలెక్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ అంటే దుష్టశక్తులపై దైవ శక్తి సాధించిన విజయానికి ప్రతీకగా పండుగను జరుపుతామని, అలాగే దీపావళి రోజున లక్ష్మీ, సరస్వతి పూజలు చేసి ప్రతీ ఒక్కరూ ఆనందోత్సాహాలతో ఉంటారని అన్నారు. బాణసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు తమ తమ రంగాల్లో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని, జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ అన్నారు.

# జాన్సన్ కిడ్స్‌లో ఘనంగా దీపావళి సంబరాలు



ఖమ్మం విద్యావిభాగం,అక్టోబర్ 30, ప్రభాతవార్త:





స్థానిక న్యూఇరా జాన్సన్ కిడ్స్ పాఠశాలలో బుధవారం ముందస్తు దీపావళి సంబరాలు ఆనందోత్సవాలతో నిర్వహించారు. పాఠశాలలో చిన్నారులు వెలుగులు పండుగను సంబురంగా జరిపారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిఠాయిలను తిని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నూనె ప్రమీదలను వెలిగించి పాఠశాల ఆవరణమంతా ప్రమీదల వెలుగులతో నింపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వెలుగుల పండుగ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో ఆనందం నింపాలని కోరారు. చీకటిపై వెలుగు విజయం సాధించిన శుభ సూచకంగా ఆనాదికాలంగా మంచి విజయానికి జ్ఞాపకంగా ఈ పర్వదినాన్ని జరుపు కుంటున్నామని తెలియ జేశారు. విద్యార్థులు తమ గృహాలలో బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లిదండ్రుల పర్యవేక్షణలో బాణసంచా మతాబులు కాల్చాలని పేర్కొన్నారు. వాతావరణంలో సంభవిస్తున్న మార్పులతో హానికర పురుగులను సంహరించడానికి దీపావళిలో మనంకాల్చే బాణసంచా దోహదపడుతుందని వివరించారు. చెడుపై మంచి గెలుస్తుందని,ఐక్యతకు, ఆత్మీయ అనురాగాలకు దివ్వెల పండుగ ప్రతీకగా నిలుస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# యస్‌బిఐటిలో ఘనంగా డిప్లొమా ఫ్రెషర్స్‌డే

ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:




యస్‌బిఐటి డిప్లొమా కళాశాలలో బుధవారం ప్రెషర్స్‌డే వేడుక జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ పేదరికము, ఆర్థిక ఇబ్బందుల కారణంగా తమ విద్యకు ఆటంకం కలగకుండా కష్టపడి చదవాలని సూచించారు. ఇంటర్ నుండి కాకుండా డిప్లొమా నుండి ఇంజనీరింగ్‌కు వస్తే అధిక నైపుణ్యాన్ని ప్రదర్శించవచ్చని చెప్పారు. ప్రణాళికబద్ధమైన నైపుణ్యాభివృద్ధి గల విద్యతోనే సరియైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అందుకు తగ్గట్టు తమ కళాశాలలో బోధనా పద్ధతులు, శిక్షణా కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ధాత్రి ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ జి.ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి.శివ, శ్రీనివాసరావు, రవీంద్రబాబు, డిప్లొమా ఇంచార్జి యమ్‌డి.జహీరుద్దీన్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సొసైటి అక్రమాలపై విచారణ ఏదీ...?

**- అడ్డుకున్న అక్రమార్కులు.. వంత పాడుతున్న అధికారులు...**

**- మౌనం వెనుక అధికారుల మతలబ్ ఏమిటి...?**

**- కల్లూరు సొసైటిపై 51 ఎంక్వయిరీ వేయాలి..**

**-రాష్ట్ర రిజిస్టర్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటికి ఫిర్యాదు..**

కల్లూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త

న్యాయం కోసం అధికారుల గుమ్మం తొక్కిన బాధితులు మమ్ములను ఎవరు ఏమి చేయలేరంటున్న ప్రబుద్ధులు తగ్గేది లేదంటున్న అక్రమార్కులు పర్మినెంట్ ఉద్యోగం రాకుండా అడ్డుకున్నారు. 2021 జీవ 41 ప్రకారం జిల్లాలో ఉన్న అన్ని సొసైటీలలో భరీత చేసిన ఉద్యోగాలు మాత్రం మాకు రాకుండా అన్యాయం చేశారు. సుమారు 12 లక్షలు ధాన్యం కొనుగోలు కమీషన్ అవినీతి అక్రమాలపై కల్లూరులో ఎక్కడ చూసినా ఏ మూలన చూసినా ఇదే చర్చ. ఇంత బహిరంగంగా మండలంలో పలు ఆరోపణలు గుప్పుమంటున్నా ఇప్పటి వరకు చర్యలు శూన్యం కావడంతో ప్రజలకు ఈ ప్రభుత్వంపై విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం పొంది ఉంది. సంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ న్యాయం కోసం అన్నింటికి తెగించి కడుపు మండిన బాధితులు కదం తొక్కారు. ఇకనైనా అధికారులు మేల్కొంటారా... అక్రమార్కులు ఇచ్చే మూటలు తీసుకొని అన్యాయాన్ని మూటగట్టుకుంటారా తేల్చాసింది బాసులే.! మండల పరిధిలోని కల్లూరు ప్రాథమిక సహకార పరపతి సంఘంలో 51 ఎంక్వయిరీ జరిగితేనే అవినీతి, అక్రమాలు పెద్ద మొత్తంలో బయటపడే పరిస్థితి ఉందని తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ త్ కోఆపరేటివ్ సొసైటీ హైదరాబాద్ వారికి ఫిర్యాదు చేశారు. గత సంవత్సరం కాలముగా సొసైటీలో పలు అవినీతి అక్రమాలు జరిగాయని తమ గోడు వెళ్ళగక్కుకున్న కనీసం ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని ఐదు సంవత్సరాలు






అదే కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసిన తోట ప్రవీణ్ ఆవేదన. ఉన్న ఉద్యోగం నుండి వెళ్ళిపోయేటట్టు ఎన్నో ఇబ్బందులు పెట్టి ఉద్యోగం రాకుండా అడ్డుపడి రావాల్సిన కమీషన్ డబ్బులు ఇవ్వకుండా కార్యాలయంలో గొడ్డుచాకిరి చేయించుకొని ఇబ్బందులు గురిచేసినారని నెత్తి, నోరు కొట్టుకున్నా ఏ ఒక్కరూ కనికరించరారేయని కన్నీరు మున్నేరుగా విలపించాడు. తమ బాధలు పట్టించుకుని తీర్చే నాథుడు లేదా అంటూ తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఇంత జరిగినా పలు పత్రికలో కథనాలు వచ్చిన ఏ ప్రజాప్రతినిధి ఏ అధికారి కన్నెత్తి చూడకపోవడం చాలా విడ్డూరంగా ఉందని అక్రమార్కులకు వంత పాడుతున్న పరిస్థితి దారుణంగా ఉందని బోరున ఏడ్చాడు. అవినీతి అక్రమాలపై సమగ్ర సమాచారం సేకరించిన ప్రవీణ్ అధికారులు కనికరించకపోతారా నాకు ఉద్యోగం రాకుండా పోతుందా అని ఆశతో మళ్ళీ అధికారుల గుమ్మం ఎక్కాడు. తప్పుడు పత్రాలతో ఖమ్మం జిల్లాలోని కల్లూరు సహకార పరపతి సంఘం సీఈఓగా చలామణి అవుతున్న బీరవల్లి శ్రీనివాసరావుపై తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటి అధికారికి ఫిర్యాదు చేశాడు. 02.02.2019 నుండి ది. 05.01.2024 వరకు డైలీ వేజ్ రూపేణా కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహించానని తెలిపారు. కల్లూరు సహకార సంఘంలో ప్రస్తుతం సీఈఓగా ఉన్న బీరవల్లి శ్రీనివాసరావు సబ్ స్టాఫ్‌గా ఉండి సదరు సంఘం నందు స్టాఫ్ అసిస్టెంట్‌గా 06.04.2006న విధులలో జాయిన్ అయ్యాయని అందువల్లే 2022లో అప్పటి సంఘ సీఈఓ రిటైర్మెంట్ అవ్వడం వలన సంఘ పాలకవర్గం తీర్మానం మేరకే సీఈఓగా ఎన్నుకోబడినానని ఆయన తెలిపియున్నారు. ఉద్దేశపూర్వకంగా పాలకవర్గాన్ని కూడా అతను స్టాఫ్ అసిస్టెంట్ అని నమ్మించారు. కానీ అతను సంఘములో సబ్ స్టాఫ్‌గా మాత్రమే ఉద్యోగంలో 06.04.2006 న విధులలో జాయిన్ అయినాడు. గత నాలుగు సంవత్సరముల నుండి పాడి కమీషన్ రూపంలో వచ్చిన సొమ్మును మాకు ఇవ్వకుండా ఇచ్చినట్లుగా చూపించారు. కమీషన్ గురించి పలుమార్లు సంబంధిత సీఈఓను సంప్రదించగా ఎటువంటి సమాచారం లేకపోగా నీ దిక్కు ఉన్నచోట చెప్పుకో పైసా కూడా ఇవ్వనని చెప్పి బెదిరిస్తూ మానసికంగా క్షోభ పెడుతున్నారని తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటీ, జిల్లా కలెక్టర్ ఖమ్మం డిపిఓకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కమీషన్ గురించి అడిగిన రోజు నుండి వైదొలిగినాను. ధాన్యం కొనుగోలుపై వచ్చిన కమీషన్ సుమారు 12 లక్షల రూపాయలను కూడా నొక్కేశారు. సబ్‌స్టాఫ్‌గా ఉన్న వ్యక్తికి, స్టాఫ్ అసిస్టెంట్‌గా ఉన్న వ్యక్తిని కాదని, సీఈఓగా అధికారం ఇచ్చుట వలన ఆయన మమ్ములను బెదిరిస్తున్నారని ఆ ఫిర్యాదులో ఉంది. సంఘం నందు ఆయన అనేక అవకతవకలకు పాల్పడుతూ అక్రమాలు చేస్తున్నాడు. ఇట్టి విషయం గతంలో అనేక దినపత్రికలలో ప్రచురించబడిన సందర్భాలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. సంఘంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని గతంలో సాక్షాత్తు సంఘం డైరెక్టర్ కిష్టంశెట్టి నరసింహారావు తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీ హైదరాబాద్ వారికి, సంబంధిత డిసిఓ ఖమ్మం వారికి పలుమార్లు ఫిర్యాదు కూడా చేశారని, సదరు ఫిర్యాదులో భాగంగా 05.02.2024న కల్లూరు సొసైటి నందు విచారణ జరిగిందని చెప్పారు. విచారణ సమయంలో సాక్షాత్ సంఘ సీఈఓగా చలామణి అవుతున్న బీరవెల్లి శ్రీనివాసరావు 06.04.2006న సంఘం నందు కార్యవర్గ తీర్మానం ప్రకారం క్లర్క్‌గా జాయిన్ అయ్యానని లిఖిత పూర్వకంగా తెలిపి అధికారులను బురిడి కొట్టించాడు. గతంలో సీఈఓగా పనిచేసి పదవీ విరమణ పొందిన ఎంవిఆర్‌బి చారి ప్రస్తుతం సీఈఓగా చలామణి అవుతున్న శ్రీనివాసరావు యొక్క సర్వీస్ రికార్డు రాయటం జరిగింది. కానీ ప్రస్తుతం అట్టి రికార్డు కూడా వేరే వాళ్ళు రాసినట్లుగా తారుమారు చేసినట్లు, గత కొద్ది రోజులుగా ఇట్టి విషయం కూడా పలు పత్రికలలో వచ్చిన అధికారులు ఎవరూ దీని మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదని, సదరు వ్యక్తి కేవలం సబ్ స్టాఫ్‌ను మాత్రమే అని స్టాఫ్ అసిస్టెంట్ కాదు అని తెలియజేసి సంఘం యొక్క ఆటిట్ రిపోర్ట్ 2022 కంటే ముందు బ్యాంక్ వారు చేసే క్వార్టర్లీ ఇన్స్‌పెక్షన్ అన్ని పరిశీలించి అక్రమంగా సీఈఓ చలామణి అవుతున్న సదరు వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని, మేము పడ్డ కష్టానికి మాకు రావాల్సిన ధాన్యం కొనుగోలు కమీషన్ మాకు ఇప్పించి మమ్మల్ని ఆదుకోవాలని, తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ కో-ఆపరేటివ్ సొసైటి, జిల్లా కలెక్టర్ ఖమ్మం వారికి, జిల్లా సహకార అధికారి వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

కొస మెరుపు ఏమిటంటే 2019-2020లో కల్లూరు సొసైటీలో సబ్‌స్టాఫ్‌గా బి. శ్రీనివాసరావు పనిచేస్తుండగా 2020-2021 నుండి 2021-2022లో అధికారులు ఇచ్చిన రెండు సంవత్సరముల ఆడిట్ రిపోర్ట్‌లో అకౌంట్ చూపించలేదు. ఎందుకంటే ఆయన బాగోతం బయటపడుతుందని 2022-2023లో మాత్రమే అధికారులు ఆడిట్ రిపోర్టులో వీకెండ్ ఉన్నట్లు చూపించారు. సొసైటీ పుట్టిన నాటి నుండి సబ్‌స్టాఫ్ లేదా రెండు సంవత్సరాలు సబ్‌స్టాఫ్ ఎందుకు చూపించలేదు.

కారణం ఏంటి అన్న విషయాలపై సమగ్ర విచారణ జరిగితేనే అసలు నిజాలు బయటికి వచ్చే అవకాశం ఉంది. ఇంతటి అవినీతి అక్రమాలకు పాల్పడినా, అధికారులు మౌనం దాల్చడం వెనుక ఉన్న రహస్యం ఏమిటన్నది ఎవరికి అంతు చిక్కని ప్రశ్నలా మిగిలింది. జరిగిన అవినీతి అక్రమాలకు బయట పడాలంటే కల్లూరు సొసైటీపై 51 ఎంక్వయిరీ జరిపించాలని కోరుతున్నారు.

# పదవి విరమణ ఉద్యోగులను సన్మానించిన కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
పనిచేసే ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్ జిల్లాలో వివిధ శాఖలలో పనిచేసి పదవీ విరమణ పొందుతున్న సిబ్బందిని కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో సన్మానించారు. బోనకల్ మండలం కలకోట జెడ్పిఎస్ఎస్‌లో రికార్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న డి.వెంకటేశ్వర్లు, ఫైర్‌స్టేషన్ మధిర లీడింగ్ ఫైర్‌మెన్‌గా పనిచేస్తున్న బి.రాంబాబు, జీజేసి గర్ల్స్ ఖమ్మంలో రికార్డ్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్న జి.వెంకట్‌రెడ్డి, పిహెచ్‌సి తిరుమలాయపాలెంలో ఫార్మాసిస్ట్‌గా పనిచేయుచున్న డి.హీరాలాల్‌లు ఈనెల పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారికి కలెక్టర్ జ్ఞాపికను అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవి విరమణ అనంతరం



వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి కుటుంబంతో జీవనం సాగించాలని అభిలషించారు. ప్రభుత్వం నుండి రావాల్సిన ప్రయోజనాల్ని త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యోగ నిర్వహణలో వారు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వి.సుబ్బారావు, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్‌కుమార్, జెడ్పిడిప్యూటీ సిఈవో నాగలక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## ఖమ్మం ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన నర్సింహారావు

**ఖమ్మం అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
ఖమ్మం ఆర్డీవోగా పదవీ బాధ్యతలు చేపట్టిన జి.నర్సింహారావు బుధవారం మర్యాదపూర్వకంగా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ని కలిసి పూలమొక్క అందించారు. గతంలో ఆయన ఖమ్మం రూరల్, రఘునాథపాలెం, డోర్నకల్ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. సమర్ధవంతమైన అధికారిగా ఆయనకు జిల్లాలో మంచిపేరు ఉంది. ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన నరసింహారావును పలువురు అధికారులు అభినందించారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో దీపావళి ఉత్సవాలు

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
శ్రీ చైతన్య పాఠశాలలో దీపావళి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. స్కూల్ ఆవరణాన్ని దీపాలతో అలంకరి ంచారు. దానిలో భాగంగా పిల్లలకి దీపావళి పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులు టపాసులు కాల్చి సందడి చేశారు. బాణసంచా కాల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల్ని ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, ప్రిన్సిపల్‌నీరజ, ప్రీప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, పిపిటి ఇంచార్జి గీత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో ఆనందోత్సవాలతో దీపావళి సంబరాలు



### ఒకరోజు ముందుగానే పండుగశోభని సంతరించుకున్న స్మార్ట్ కిడ్జ్ పాఠశాల

**ఖమ్మం విద్యావిభాగం,అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
స్థానిక స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో బుధవారం ముందస్తు దీపావళి సంబరాలు ఆనందోత్సవాలతో నిర్వహించారు. పాఠశాలలో చిన్నారులు వెలుగులు పండుగను సంబురంగా జరిపారు. తొలుత లక్ష్మీదేవికి విశేష రీతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిఠాయిలను తిని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులు పర్యావరణ రహిత బాణసంచా వెలుగులు నింపారు.నూనె ప్రమీదలను వెలిగించి పాఠశాల ఆవరణమంతా ప్రమీదల వెలుగులతో నింపారు. బాణసంచా కాలుస్తూ చిన్నారులు ఉత్సాహంగా సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ వెలుగుల పండుగ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలతో ఆనందం నింపాలని కోరారు. చీకటిపై వెలుగు విజయం సాధించిన శుభ సూచకంగా ఆనాదికాలంగా మంచి విజయానికి జ్ఞాపకంగా ఈ పర్వదినాన్ని జరుపుకుంటున్నామని తెలియజేశారు. విద్యార్థులు తమ గృహాలలో బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లిదండ్రుల పర్యవేక్షణలో బాణసంచా మతాబులు కాల్చాలని పేర్కొన్నారు. వాతావరణంలో సంభవిస్తున్న మార్పులతో హానీకర పురుగులను సంహరించడానికి దీపావళిలో మనంకాల్చే బాణసంచా దోహదపడుతుందని వివరించారు. చెడుపై మంచి గెలుస్తుందని,ఐక్యతకు, ఆత్మీయ అనురాగాలకు దివ్వెల పండుగ ప్రతీకగా నిలుస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞలో అంబరాన్నంటిన దీపావళి వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**



స్థానిక విడివోస్ కాలనీలో సర్వజ్ఞ పాఠశాలలోని విద్యార్థులు దీపావళి పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. పిల్లలు రంగు, రంగుల దుస్తులతో వివిధ రకాల దీపాలను వెలిగించి, ఎకో ఫ్రెండ్లీ టపాసులను వాడి దీపావళిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీమతి నీలిమ మాట్లాడుతూ చిన్నారులకు దీపావళి ప్రాముఖ్యతను మన ఆచార వ్యవహారాల పట్ల, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల మన పండుగల యొక్క గొప్పతనాన్ని చిన్నారులకు ఆమె వివరించారు. అదే విధంగా డైరెక్టర్ ఆర్.వి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ దీపావళి పండుగలో బాణసంచా కాల్చేటప్పుడు పిల్లలు కాటన్ దుస్తులను మాత్రమే ధరించి టపాసులను జాగ్రత్తగా కాల్చాలని ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పిల్లలకు తెలియజేశారు.ఎకో ఫ్రెండ్లీ టపాసులను వాడాలని ప్రకృతికి ఎలాంటి హానీ కలగకుండా దీపావళి వేడుకలను జరుపుకోవాలని ఈ దీపావళి పండుగలాగా ప్రతి ఒక్కరి జీవితం నూతన కాంతులతో వెలుగొందాలని కోరారు.

## ఎక్సలెంట్‌లో దీపావళి

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 :**



మణుగూరు పట్టణంలోని ఎక్సలెంట్ హైస్కూలు నందు బుధవారం ముందస్తుగా దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు బాణా సంచా కాలుస్తూ ఆనందోత్సాహాలతో దీపావళి వేడుకలు నిర్వహించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్‌లో దీపావళి వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 30,ప్రభాతవార్త:**
స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్లో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్దిని, విద్యార్దులు రకరకాల ఆకారాలలో దీపాలను వెలిగించి కండ్లు మిరిమిట్లు గొలిపే విధంగా రంగురంగుల కాంతివంతమైన కాకరవత్తులను వెలిగించి ఒక రోజు ముందుగానే దీపావళికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ దీపావళి పండుగను కాలుష్యరహితంగా పర్యావరణ రహితంగా జరుపుకోవాలని తారాజువ్వలాగా ఆకాశమే హద్దుగా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటూ మీ భవిష్యత్తు అంతా దీపావళి వెలుగుల మాదిరి ప్రకాశవంతం కావడానికి రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రణాళిక బద్దంగా పనిచేస్తుందని అన్నారు.




దీపావళి ప్రత్యేకతను తెలియజేస్తూ చెడుపై మంచి విజయానికి చిహ్నంగా దీపావళిని జరుపుకోవాలని అందరి జీవితాలలో అందకారం తొలిగి వెలుగులు నిండాలని సుఖ సంతోషాలతో ఉండాలని విద్యార్దులను ఆశీర్వదించి అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాగినేనిప్రోలు గ్రామంలో విజయవంతమైన పశువైద్యశిభిరం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో గోపాలమిత్ర (గర్భకోశ వ్యాధి) చికిత్స శిభిరం సారపాక పశువైద్యశాల పరిధిలో గల నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామం నందు మొరంపల్లి బంజర పశువైద్యులు, సారపాక పశువైద్యులు డా.బాలకృష్ణ, డా.రాజేందర్‌ల పర్యవేక్షణలో బుధవారం ఏర్పాటు చేశారు. రైతులు శిభిరానికి మూడు తెల్ల పశువులు, 30 గేదెలు తీసుకుని వచ్చారు. వాటిని పశువైద్యులు పరీక్ష చేసి అవసరమైన మందులు అందించారు. 25 దూడలను నట్టల మందులు త్రాగించారు. కార్యక్రమానంతరం డా.బాలకృష్ణ రైతులకు పాడి పశువుల పెంపకంలో మెలకువలు, పశుగ్రామాల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్‌వైజర్ లక్ష్మన్, గోపాల మిత్రులు, టీ.గోవిందరెడ్డి (జాతీయ మానవ జంతు హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధి) నాగరాజు, కిరణ్, నాగేశ్వరరావు, వీ.ఏ.వెంకన్న, బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌ఫార్మర్ నెపంతో గ్రామస్తుడిని హతమార్చిన మావోలు

చర్ల, ప్రభాతవార్త :



ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్‌లో మావోలు ఘాతుకానికి పాల్పడ్డారు. ఇన్‌ఫార్మర్ నెపంతో బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీసు స్టేషన్ పరిధిలోని ఫట్కెల్ గ్రామానికి చెందిన గ్రామస్తుడిని హతమారినట్లు బాసగూడ పోలీసులు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... ఉసూరు బ్లాక్‌లోని బాసగూడ పోలీసుస్టేషన్ పరిధిలోని ఫట్కెల్ గ్రామానికి చెందిన ముత్తయ్య (35) అనే వ్యక్తిని పోలీసు ఇన్‌ఫార్మర్ ఆరోపణలపై గత రాత్రి పదునైన ఆయుధంతో హత్య చేశారు. సంఘటనా స్థలంలో నక్సలైట్ల పామెడ్‌ఏరియా కమిటీ జారీ చేసిన కరపత్రం లభ్యమైనట్లు తెలిపారు. ఇందులో మరణించిన గ్రామస్తులు పోలీసు ఇన్‌ఫార్మర్‌గా ఆరోపణలు ఎదుర్కొంటున్నాడని, హత్యకు పాల్పడ్డారని తెలిపారు. బాసగూడ పోలీసు స్టేషన్ పరిధిలో చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారని తెలిపారు.

## రోడ్డుపై ఉత్తరాలు పడవేయడంపై విచారణ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతారామపురం బ్రాంచీ పోస్ట్ ఆఫీస్‌కు సంబంధించిన కొన్ని ఉత్తరాలు మండల కేంద్రం లక్ష్మీనగరం గ్రామంలోని రహదారిపై పడి ఉండటంపై పలు పత్రికల్లో కథనలు వచ్చాయి. దీంతో భద్రాచలం తపాల శాఖ అసిస్టెంట్ సూపర్‌డెంట్ అశోక్ కుమార్ బుధవారం విచారణ చేపట్టారు. సీతారాంపురం గ్రామంలో ఉన్న బ్రాంచీ తపాల కార్యాలయాన్ని సందర్శించి రహదారిపై ఉత్తరాలు పడి ఉండటంపై సిబ్బందిని విచారించారు. నిర్లక్ష్యంగా ఉత్తరాలను రహదారిపై పడివేయడం పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ చేసి జిల్లా పోస్టల్ అధికారులకు నివేదిక పంపనున్నట్లు ఆయన తెలిపారు.

## ముల్కనూరులో గ్రీన్ దివాళి

భీమదేవరపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త :

ముల్కనూరులో గ్రీన్ దివాలి వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున ఏకెవి ఆర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో గ్రీన్ దివాలి వేడుకలు విద్యార్థులు నిర్వహించగా ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుపుకునే దీపావళి పండుగ రోజున నరకాసురుని సంహరించినందుకు హిందువులు ప్రతి ఇంటి ముంగిలిలో దీపాలు వెలిగించడం టపాసులు పేల్చడం ఆనవాయితీగా మారింది వాతావరణ కాలుష్యం నివారించేందుకు గ్రీన్ దివాలి జరుపుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ ప్రోగ్రాం ఆఫీసర్ గుంటి ఓదేలు, శ్రీధర్, భారతి, అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో వైద్య శిబిరం

**-వైద్య శిబిరాన్ని పరిశీలించిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చైతన్య**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ పుల్లరెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో బుధవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చైతన్య సందర్శించి పరిశీలించారు. ఇటీవల ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులు కాలుషిత నీరును తాగి అనారోగ్య పాలైయ్యారు. ఈ సందర్భంగా ఏకలవ్య పాఠశాలలో ఉన్న విద్యార్థులందరి రక్త నమూనాలు సేకరించి రక్త పరీక్షల నిమిత్తం టీ హబ్‌కు పంపించారు. విద్యార్థులు బాత్‌రూమ్‌కి వెళ్లినప్పుడు, ఆహారం తీసుకున్నప్పుడు చేతులు శుభ్రపరుచుకోవాలని, ఆశ్రమ పాఠశాలలో వంటకి, విద్యార్థుల త్రాగునీరుకి ఫ్యూరీపాయిడ్ నీటిని ఉపయోగించాలని ఆశ్రమ పాఠశాల సిబ్బందికి వైద్యులు సూచించారు. హాస్టల్‌లోని వంటగది, డార్మెటరీ, సిక్ రూమ్, టాయిలెట్స్, పరిసరా ప్రాంతాలను వైద్యులు పరిశీలించారు. ఏకలవ్య హాస్టల్‌లో విద్యార్థుల ఆరోగ్యం కుదిటపడే వరకు ప్రతిరోజు హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, సూపర్వైజర్ ఈశ్వరమ్మ, ఏఎన్ఎం దుర్గాదేవి, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఐక్యతను చాటే ఉద్యోగుల సమ్మేళనం వనసమారాధనను విజయవంతం చేయాలి

**జెఏసి మహిళా విభాగం నేతలు పిలుపు**

ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:



టిఎన్‌జివోస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కులవన బోజనాలకు విరుద్ధంగా జరుగుతున్నా సకల ఉద్యోగుల సమ్మేళనం, వన సమారాదన కార్యక్రమం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. నిరంతరం ఒత్తిడికి లోనయ్యే మహిళలకు వనసమారాధన వంటి కార్యక్రమాలు ఆటవిడుపుగా ఉంటాయని మహిళా సంఘాల నేతలు అన్నారు. ముఖ్యంగా ఇప్పటి వరకు ఎన్నడూ జరగని రీతిగా ఖమ్మంలో జరుగుతున్న వనసమారాధన కార్యక్రమంపట్ల మహిళలు ఎంతో సంతోషమన్నారు. మహిళల కోసం రూపొందించిన క్రీడా పోటీల్లో మహిళలు అన్ని విభాగాల్లో పోటి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జెఏసి నేతలు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, ఆయా కార్యవర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మహిళ్యా ఉద్యోగి విధిగా పాల్గొని ప్రతిష్టాత్మకంగా జరిగే కార్యక్రమం విధిగా పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో జి.ఉషశ్రీ, పి.సుధారాణి, ఎస్.లలితకుమారి, జి.లలితమ్మ, కె.పద్మజ, సిహెచ్.రోజా, స్వరూప, నాగమణి, షమ్మీ, శ్వేత, జి.రమ, కె.సుధా, ఎన్.విజయ, ఎస్.భవాని, పద్మ, పి.చంద్రకళ, జి.లావణ్య, టి.భవాని, కేశవలక్ష్మి, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

## శారదా విద్యాలయంలో హరిత దీపావళి

పరకాల, అక్టోబరు 30, ప్రభాతవార్త :

పట్టణంలోని శారదా విద్యాలయం ఉన్నత పాఠశాలలో బుధవారం ముందస్తుగా హరిత దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో రంగు రంగుల ముగ్గులను వేసి దీపాలను వెలిగించి ఆటపాటలతో సందడిగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా తరతరాలుగా దీపావళి పండగను జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణానికి హాని కలిగించకుండా దీపావళి పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌరహక్కులపై అవగాహన

తరిగొప్పుల, అక్టోబరు 30 ప్రభాతవార్త :



రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌరహక్కులపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీఐ అబ్బయన అన్నారు. మండల పరిధిలోని భోజ్యతండా గ్రామపంచాయతీలో తహసీల్దార్ నాగేశ్వర చారి ఆధ్వర్యంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించిన సభలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ అబ్బయ్య మాట్లాడుతూ పౌర హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భూక్య జూంలాల్, ఆర్ఐ రవీందర్, అంగన్వాడీ టీచర్లు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైబర్‌నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

చిల్పూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త :



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండలంలోని రాజవరం గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పిల్లలు అన్నిరకాల పరిజ్ఞానం కలిగి ఉండాలని, సైబర్‌నేరాలపట్ల ఆడపిల్లలుజాగ్రత్త వహించాలన్నారు. ఏదైనా మెసేజ్ గానీ ఫోన్‌గానీ వస్తే ఎటువంటి బ్యాంక్ సమాచారం ఇవ్వవద్దని తెలిపారు. సైబర్‌నేరాల పట్ల ఇబ్బంది ఏర్పడితే 1930కి డయల్‌చేయాలన్నారు. బాలకార్మికులు త్వరగా వివాహం చేసుకోవద్దని సూచించారు. అలాగే చుట్టుపక్కల ఎవరైనా గంజాయి స్వీకరించినట్లయితే వందకు డయల్ చేయాలని తెలిపారు. పాఠశాల ఎస్ఓ ప్రశాంతి, ఏఎస్ఐ జయకుమార్, హెచ్‌సీ శ్రీనివాస్, కానిస్టేబుల్ వీరన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదు పక్కగా నమోదుచేయాలి

రఘునాథపల్లి, అక్టోబరు 30 ప్రభాతవార్త :



మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలు ప్రతీ అంశాన్ని పక్కగా యుడైస్ ప్లస్‌లో నమోదు చేయాలని ఏఎస్ఓ శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని సెయింట్ ఆల్ఫోన్స్ సెయింట్ మేరీ మోడల్‌స్కూల్, సరస్వతి శిశుమందిర్, జాఫర్‌గూడెం, ఖిలాషాపురం పాఠశాలలను సందర్శించి ఆన్లైన్లఓ యుడైస్ అపార్ ద్వారా విద్యార్థుల వివరాలు ఖచ్చితమైన అంశాలతో కూడిన సమాచారాన్ని అందించడం ద్వారా విద్యార్థులకు భవిష్యత్‌లో ఎలాంటి ఆటంకాలు ఉండకుండా సమాచారం క్లుప్తంగా నిక్షిప్తమై ఉండడమే కాకుండా మనకు కావాల్సిన సమయంలో తొందరగా క్రోడీకరించుకునే అవకాశం ఉంటుందని సూచించారు. అపార్ ద్వారా త్వరలో విద్యార్థులకు 12అంకెల గుర్తింపు నంబర్ రావడంతో తన విద్యపూర్తయ్యే వరకు అదే నెంబర్ మీద విద్యార్థి చదువును కొనసాగించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఏఎస్ఓ సందర్శన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్స్ అండ్ ప్రిన్సిపాలన్స, ఎంఐఎస్ సమ్మయ్య, సీఆర్‌పీకనకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పొట్లపల్లి

చిల్పూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త :

చిల్పూరు మండల ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలను బుగులు వేంకటేశ్వరస్వామి మాజీ చైర్మన్, శాశ్వత ధాత పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు దివ్వెలతో చీకట్లను పారదోలేది దీపావళి అని, వెలుగు పంచే దీపావళి ప్రతీ ఒక్కరి జీవితంలో వెలుగును ఇవ్వాలని కోరుకుంటున్నట్లు, పేదలు, రైతులు జీవితాలలో వెలుగు నిండాలని వెంకటేశ్వరుని ఆశీస్సులు ప్రతీ ఒక్క కుటుంబానికి ఉండాలని కోరారు.

## బీఆర్ఎస్ పార్టీ అన్ని కమిటీలు రద్దు
## 4న కొత్తకమిటీలను ఏకగ్రీవంగా ప్రకటిస్తాం



*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 :*

భద్రాచలం నియోజకవర్గంలోని బీఆర్ఎస్‌పార్టీ అన్ని కమిటీలను కేంద్ర పార్టీ ఆదేశాలతో రద్దు చేసినట్లు పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన బుధవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. త్వరలోనే కొత్త కమిటీలు ఏర్పాటుచేయడం జరుగుతుందని, కార్తీకమాసం మొదటి సోమవారం వచ్చేనెల 4న చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాలకు కొత్తనాయకత్వాన్ని ఆయా మండలాల నాయకుల సమన్వయంతో ఏకగ్రీవంగా ప్రకటిస్తామని ఆయన తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్నిరకాల పార్టీ కమిటీలను, అనుబంధ సంఘాల కమిటీలను పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టి పార్టీని పునర్వైభవం దిశగా నడిపించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అందులో భాగంగా జిల్లాకు ఈశాన్యాన ఉన్న భద్రాచలం నియోజకవర్గం నుంచి పార్టీ కమిటీలను చేపట్టి భవిష్యత్తులో ప్రతిపక్షపార్టీగా కేసీఆర్ నాయకత్వంలో ప్రజాపోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన 420 హామీలను అమలుచేసేవరకు పార్టీని సమన్వయంతో ఏకతాటి మీద నడిపించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలను ఎండగట్టి ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్‌పార్టీకి అనుకూలంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా ప్రజలను సిద్ధం చేస్తామని ఆయన తెలిపారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్దంతిని విజయవంతం చేయండి...

*కామేపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లిలో గురువారం ఉదయం 10గంటలకు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్దంతి కార్యక్రమంను మండల కాంగ్రెస్ కమిటటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మంత్రి తుమ్మల ను కలిసిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి



*కామేపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తెలంగాణ అగ్రికల్చర్ పార్మర్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినంధించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

*ఆలేరు ప్రభాతవార్త:*

విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని, రానున్న రోజుల్లో క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జెడ్‌పిహెచ్ఎస్ హై స్కూల్ ఆవరణంలో దినచర్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనంతరాములు జ్ఞాపకార్థంతో నిర్వహించిన జిల్లా స్థాయిలో కబడ్డీ గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేహదారుధ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు.

## కార్మికుల ప్రతీకల ఏర్పాటుకు స్థలం పరిశీలన



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు ఏరియాలో జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి సింగరేణి కార్మికుల ప్రతీకలను ఏర్పాటుకు కరెంట్ ఆఫీస్, కారేపల్లి ఎక్స్‌రోడ్‌లోని స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలోని కార్మికుల పనివిధానాలను విగ్రహాలను రూపొందించి ఇల్లెందు పట్టణంలోని అనువైన ప్రదేశం పరిశీలించడం జరిగిందని ఆయా విగ్రహాలను ఏర్పాటు చేసి తద్వారా సింగరేణి సంస్థ, సంస్కృతి వారసత్వాన్ని ప్రతిబింభించాలని జీఎం జాన్ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రతీకలను ఏర్పాటుకు సానుకూలంగా స్పందించారు. ప్రతీకల త్రిష్టాపన జరుగుతుందని తెలిపారు. బొగ్గుకు పుట్టినిల్లైన ఇల్లెందు ఏరియాను ఖ్యాతిని అందరికీ తెలియజేసేలా విగ్రహాల ప్రతిష్టాపన చేస్తానని ఎమ్మెల్యే కోరం కనకయ్య జీఎం జాన్ ఆనంద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతీకలకు అవసరమైన అనుమతులను త్వరతిగతిన ఇవ్వాలని స్పందించిన అధికారులకు ఆదేశాలకు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ మోహన్‌రావు, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడ జె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై విద్యుత్తు భారాన్ని మోపకుండా ఆపిన బీఆర్ఎస్



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రజలపై 18,500 కోట్ల విద్యుత్తు బారాన్ని ఆపడంలో విజయం సాధించినందుకు ఇల్లెందు పట్టణంలో బీఆర్ఎస్ బాణాసంచా పేల్చి సంబురాలను జరుపుకుంది. ఈఆర్సీ ప్రజల నుంచి వచ్చిన తీవ్రమైన వ్యతిరేకతను ప్రజాభిప్రాయ సేకరణను ప్రధాన ప్రతిపక్షంగా వినిపించన వాదనలను పరిగణలోకి తీసుకుని ప్రజలపై భారీ విద్యుత్తు భారాన్ని మోపకుండా బీఆర్ఎస్ పార్టీ పనితీరు గొప్పదని మాజీ ఎమ్మెల్యే బాణోతు హరిప్రియ అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపైన వేయాలనుకున్న విద్యుత్తు ఛార్జీ భారాన్ని ఆపిన సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఇల్లెందు నియోజకవర్గ కేంద్రమైన జగదాంబ సెంటర్‌లో బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పది సంవత్సరాలు ఏనాడు విద్యుత్తు ఛార్జీలు పెంచని బీఆర్స్ ప్రభుత్వాన్నికి భిన్నంగా కేవలం పదినెలలలోపు రూ.18,500 విద్యుత్తు ఛార్జీల పెంపు ప్రతిపాదనలను రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్‌లో ఈఆర్సీని ఒప్పించగలిగామని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రనుంచి మొదలుకుని ఇప్పటి వరకు ప్రధాన ప్రతిపక్షం వాదనలోని సహేతుకతని విని సంపూర్ణంగా ఛార్జీల పెంపు ప్రతిపాదనను తిరస్కరించడం మొదటి సారి అన్నారు. ఈ కార్యక్రమంలో దిండిగాల రాజేందర్, సిలివేరు సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, జేకే శ్రీను, ఖమ్మంపాటి రేణుక, దాస్యం ప్రమోద్, భావుసింగ్, ఎం.డీ జబ్బార్, గిన్నారపు రాజేష్, రాచపల్లి శ్రీను, వసంతరావు, హరిప్రసాద్, శ్యామల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

*ఆలేరు ప్రభాతవార్త:*

ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయం అని ఆలేరు బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేష్, గంగుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టి రూ.18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై పడకుండా ఆపడంలో విజయం సాధించినందుకు, బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో బీఆర్ఎస్ శ్రేణులు మిఠాయిలుతో ఘనంగా సంబురాలు నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కేవోసీ చుట్టుపక్కల గ్రామాల రైతులకు న్యాయం చేయాలి

*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 30:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండంలోని కోయగూడెం ఉపరితలగని చూట్టు పక్కల గ్రామాల్లోని రైతులు వేసిన పంటాలకు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, రైతులను కోయగూడెం ఓసీ సింగరేణి అధికారులు న్యాయం చేయాలని సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరవత్ సురేష్ అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.... కోయగూడెం ఓసీ చూట్టు పక్కల సుమారు 15వందల ఎకరాల భూమిని సాగు చేస్తున్నారని, రైతులు నీటి వసతి లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. తెల్లవాగు చెరువు, రావులపాడు, గడ్డి చెరువు, లచ్చగూడెం, చాకలి ఒర్రె, సుక్కాలబోడు, చెరువుల్లో నీరు కోయగూడెం ఓసీ వల్ల నీరు అడుగంటిందని వాపోయారు. కోయగూడెం ఓసీ బాంబు పెలుళ్ల వల్ల వేసిన వరి పోలం ఎండిపోతుందని అన్నారు. కోయగూడెం ఓసీ చూట్టు ఉన్న గ్రామాల్లోని రైతులను ఆదుకోవాలని తక్షణమే వారికి నీటి సహాయం చేయాలని, తగు చర్యలు తీసుకోవాలని కోయగూడెం పీవోని కోరారు. నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఓకే కుటుంబంలో 4గురికి రుణాలు అందజేత



*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 30:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని బేతంపూడి సోసైటి కార్యాలయంలో ఓకే కుటుంబంలోని 4గురుకి రుణమాఫీ అయ్యిందని బేతంపూడి సోసైటి చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా లక్కినేని సురేందర్‌రావు మాట్లాడుతూ... ఓకే కుటుంబానికి చెందిన వారికి బుధవారం బేతంపూడి సోసైటి సంఘంలో రుణాలను మంజూరు చేశామని తెలిపారు. మండలంలోని రైతులకు సోసైటిలో రుణామాఫీ అయిన రైతులందరికి తిరిగి రుణాలు అందజేస్తున్నామని అన్నారు.

## లక్ష్మి పార్థివ దేహం మెడికల్ కళాశాలకు అప్పగింత

*ఆలేరు ప్రభాతవార్త:*

ఆలేరు మండలం శారాజిపేట గ్రామ నివాసి మంత్రి లక్ష్మి( వయస్సు 90, భరతన స్వాతంత్ర్య సమరయోధులు కిష్టయ్య) అనారోగ్యంతో మరణించారు. సమాజ హితం కోరి, కుటుంబ సభ్యులు కుమారుడు మంత్రి దేవేందర్, కూతుర్లు ముగ్గురు, మనుమలు, మనవరాలు, వైద్య విద్య నిమిత్తం మెడికల్ కాలేజీకి అప్పగించుటకు ముందుకు రాగా తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్, వరంగల్ ప్రత్యేక అంబులెన్స్‌లో పార్థివ దేహాన్ని, ప్రభుత్వ మెడికల్ కాలేజ్ జనగామ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్‌రావుకి, అనాటమీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ మానస, డాక్టర్ జితేంద్ర అనాటమీ సిబ్బందిలకకు అప్పగించారు. ఈ పార్థివ దేహంతో 100 మంది వైద్య విద్యార్థులు వైద్య విద్యను నేర్చుకుంటారు. శాస్త్ర పరిశోధనకు కూడా తోడ్పడుతుంది. పార్థివ దేహం కాలుస్తే బూడిదవుతుంది, పాతి పెడితే మట్టి అవుతుంది అంటారు కాళోజి గారు. కాబట్టి మరణానంతరం మనందరం సామాజిక బాధ్యతగా భావించి, మరణానంతరం శరీర దానం చేసి జీవితాలను ధన్యం చేసుకుందాం అని ప్రిన్సిపల్ అన్నారు. నేత్ర శరీర అవయవ దానాలు మానవాళికి మహా ఉపయోగాలని, మరణానంతరం అందరం నేత్ర అవయవ శరీర దానాలు చేయడానికి ముందుకు రావాలని కోరారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల

*దమ్మపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*



ప్రజల జీవితాల్లో చీకటిని పారద్రోలి వెలుగు నింపే పండుగా మరియు చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా జరుపుకునే దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగను తెలంగాణతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ప్రతీ ఇంట సంతోషంతో వెలుగులు నిండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు. ఇదే క్రమంలో టపాసులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తుమ్మల సూచించారు.

## బీటీపీఎస్‌కు సాంక్షన్ పోస్టులు మంజూరుచేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 :*



భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)కు సాంక్షన్ పోస్టులు మంజూరుచేసి కార్మికులకు ప్రమోషన్లు కల్పించాలని కోరుతూ బుధవారం టీఎస్‌పీఈయూ-1535 నాయకులు హైదరాబాద్‌లోని విద్యుత్‌సౌధ నందు జెన్కోడైరెక్టర్ అజేయ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెంట్రల్‌కమిటీ ప్రధాన కార్యదర్శి డి.రాధాకృష్ణ, బీటీపీఎస్ రీజనల్ అధ్యక్షులు బి.ప్రసాద్, నాయకులు ఆర్.రవిచంద్ర, ఎన్.సాంబ తదితరులు పాల్గొన్నారు.

## పూజారి జ్యోతికి లెజెండ్ అవార్డు




*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 :*

మణుగూరుకు చెందిన గాయినీ, స్వచ్ఛందసేవా నిర్వాహకురాలు పూజారి జ్యోతికి కల్తీ నర్సయ్య చారిటబుల్ ట్రస్ట్, స్వరమాధురి మెగా కల్చరర్ ఖమ్మం వారి సంయుక్త ఆధ్వర్యంలో లెజెండ్ అవార్డును అందజేశారు. ఈ అవార్డును బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయస్థాయి విశ్వవిఖ్యాత కీర్తి పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమంలో పూజారి జ్యోతి అందుకున్నట్లు తెలిపారు.

## కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన యాదగిరి



*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 :*

మణుగూరు మున్సిపల్ కమిషనర్‌గా బి.యాదగిరి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఉమామహేశ్వరరావు జహీరాబాద్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు.

## ఎమ్మెల్యే జారెకు ముస్లిం సోదరుల వినతి



*దమ్మపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు పాల్గొని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈక్రమంలో మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలు నియోజకరవ్గ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అదే విధంగా త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించబోయే అర్హులైన ముస్లిం మైనార్టీలకు అన్యాయం జరగకుండా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. ఇదే క్రమంలో ముష్టిబండ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మసీద్ నిర్మాణానికి సహకరించాలని, నియోజకవర్గ వ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న మసీద్‌లు, షాదీఖానాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానని, మైనార్టీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, అలాగే ముష్టిబండలో నూతనంగా నిర్మించే మసీద్ నిర్మాణానికి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్, జిల్లా నాయకులు షేక్ గఫార్, దస్తగిరి, జానీమియా, హబీబ్, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో వేతనాలు, వంట బిల్లులు వెంటనే ఇవ్వాలి




*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

మధ్యాహ్నభోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు, వంట బిల్లులు, కోడిగ్రుడ్డు బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎంఇఓ కార్యాలయం వద్ద బుధవార ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఇస్తున్న మెనూ చార్జీలు మార్కెట్ ధరకు ఏ మాత్రం పొంతన లేకుండా ఉందన్నారు. దీంతో అరకొర మెనూ చార్జీలతో వంట నిర్వహించాలంటే మధ్యాహ్నభోజన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అప్పులు తెచ్చి వండిపెడుతున్నారని అయినప్పటికి బిల్లులు 4,5 నెలలు దాటిన రావడం లేదన్నారు. మధ్యాహ్నభోజన కార్మికులకు వేతనాలు సరిగా రాక, బిల్లులు రాని క్రమంలో వంట నిర్వహణ చేసేదెట్టా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.10వేల వేతనం ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, గ్రుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, రెండు జతల యూనిఫామ్‌లు ఇవ్వాలని, పిఎఫ్,ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగదుర్గ, సీత, పద్మ, రమాదేవి, వెంకమ్మ, మహాలక్ష్మి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన పాస్టర్ ఫెలోషిప్ కమిటి

*దమ్మపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారెను అశ్వారావుపేట మండలంలో నూతనంగా ఎన్నికైన పాస్టర్ ఫెలోషిప్ గౌరవ సలహాదారు వెలుగు జాకబ్, డి కుమార్, సాధు రమేష్, జ్యోతిబాబు, పిట్ట జాన్‌ల ఆధ్వర్యంలో బుధవారం కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారెను పాస్టర్స్ యొక్క అవసరాలను, క్రైస్తవులకు కావల్సిన బరియల్ గ్రౌండ్ కమ్యునిటి హాల్ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని కోరుతు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారులతో మాట్లాడి సహకరిస్తానని, క్రైస్తవులకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ గుబ్బల సజీవరాజు, వర ప్రసాద్, కుంజ కిరణ్, చంద్రశేఖర్, రవిబాబు, ఉదయ్‌పాల్, భూక్యా జాషువ, సత్యం, ప్రేమ్, శ్రీకాంత్, గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ప్రజలు మెచ్చారు కాబట్టే అధికారం ఇచ్చారు

*దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 30 ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి, కాంగ్రెస్ కు పట్టం కట్టినా , బిఆర్ఎస్ పార్టీ అధినాయకులకు బుద్ధిరాలేదని, ప్రజలు మెచ్చారు గనుకనే రేవంత్ సర్కార్ ఉర్పాటు చేశారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు వాసం వేణు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ చూసినా డ్రగ్స్ దందాలు, రైతు ఆత్మహత్యలు, గిట్టుబాటు ధరలు లేక ఆందోళనలు వంటి కార్యక్రమాలు ఎన్నో ప్రజలు చూశారన్నారు. ప్రభుత్వ భూములను కాపాడట కోసం కాంగ్రెస్ సాహసం చేస్తే దానిని ప్రజలలోకి తప్పుగా తీసుకువెళ్ళే దర్మార్గపు ఆలోచనను మానుకోవాలన్నారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకున్నది నిజమా ..?కాదా..?నాణ్యత లేని ప్రాజెక్టులతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందెవరు..? అంటూ బిఆర్ఎస్ పై ద్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుమని పదినెలలు కాకముందే ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు గ్యారంటీలను అమలు చేశారనే సంగతి మరిచారా ..? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలకులను, ప్రభుత్వాన్ని విమర్శించే పనికిమాలిన పనులు మానుకోవాలని, హుందాగా రాజకీయాలు చేయాలని హితవు పలికారు. లేనిపక్షంలో వచ్చే ఐదేళ్ళలో కూడా బిఆర్ఎస్ పార్టీకి ఎక్కడా కూడా డిపాజిట్లు లేకుండా యువత ద్వజమెత్తుందన్నారు. కాంగ్రెస్ యువతతో పెట్టుకుంటే రాబోయే ఎన్నికలకు సరైన బుద్ధి చెప్పాల్సి వస్తుందన్నారు.

## పెట్రోలు బంక్‌లపై కొరవడిన పర్యవేక్షణ

*దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 30 ప్రభాతవార్త :*

మండలంలో ఉన్న పెట్రోలు బంక్‌లపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. మండలంలో దాదాపుగా ఐదు ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్లు ఉన్నట్లు సమాచారం. కనీసం రెండు మూడు నెలలకొకసారైనా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు ఎక్కడా కూడా పరిశీలన చేసినట్లు లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పెట్రోలు బంక్ యాజమాన్యాలు ఆడిందే ఆట ,పాడిందే పాటగా వారి వ్యవహారశైలి రోజు రోజుకు మితిమీరిపోతుంది. గండుగులపల్లి లో ఉన్న ఫిల్లింగ్ స్టేషన్‌లో కొన్ని అక్రమాలను ఆనాడు గ్రామస్థులు వెలికితీయడం వల్లనే అక్కడ అధికారులు పరిశీలన చేవారు. అక్రమాలు బయల్పడినట్లు తేలడంతో అక్కడి బంక్‌ను మూసేసినట్లు స్థానికులు కొందరు సమాచారం అందించారు. పట్టణ కేంద్రంలో ఉన్న ఓ బంక్‌లో అనేక మార్లు వివాదాలు జరిగినా కూడా అధికారులు పట్టించుకోకపోవడం ప్రజలలో పలుఅనుమానాలకు తావిస్తుంది. గత రెండు రోజుల క్రితం గిరిజన ఫిలింగ్ స్టేషన్ లో కూడా పెట్రోలు సక్రమంగా రాలేదని ఓ వినియోగదారుడు లబోదిబో మంటూ మొరపెట్టుకున్నాగాని పట్టించుకున్నవారే లేరు. తూనికలు, కొలతల అధికారులు గానీ, నాణ్యత పరిశీలించే అధికారులు గానీ తరచుగా చెకింగ్‌లు చేస్తున్నట్లైతే ఈ తరహా అక్రమాలు జరిగే అవకాశాలు ఉండవనే వాదన ప్రజల నుండి వినియోగదారులనుండి వినిపిస్తుంది. వినియోగదారులను కాపాడాల్సిన అధికారులే నెలసరి మామూళ్ళకు పాల్పడుతున్నారని , అందుకే పర్యవేక్షణలు కరువయ్యాయని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. అంతేగాక ఫిల్లింగ్ కేంద్రాల వద్ద పనిచేసే కార్మికులు కూడా కనీసం విద్యార్హత లేకపోవడం వల్లఎంతరేటుకు ఎన్ని పాయింట్లు వస్తాయనేది చెప్పలేని స్థితిలో ఉంటున్నారు. పెట్రోలు ఫిల్లింగ్ చేసిన తర్వాత బిల్ ఇవ్వడం లేదని, అడిగిన వారికి కూడా తర్వాత ఇస్తామంటూ సమాధానం ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఏదైనా సరే తరచుగా అధికారుల పర్యవేక్షణ కొరవడినందువల్లనే వినియోగదారులకు సమస్యలు వస్తున్నాయని ఆవేధన చెందారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.



## వైరా పాత శివాలయంలో కార్తీకమాస విశేష పూజలు

వైరా, అక్టోబర్30,ప్రభాతవార్త:



శ్రీరాజరాజేశ్వరి సమేత శ్రీరాజరాజేశ్వరి స్వామి దేవాలయం శ్రీశృంగేరి జగద్గురు మహా సంస్థానం శ్రీజ్ఞానానంద ఆశ్రమం పాత శివాలయం నందు కార్తీక మాస పూజలు సత్యనారాయణ వ్రతాలు చండీ హోమాలు రుద్రాభిషేకములు ఉంటాయని పాత శివాలయ అర్చకులు పేర్కొన్నారు. నవంబర్2వ తేది నుండి మారర్గశిర శుద్ధ పౌర్ణమి సోమవారం డిసెంబర్2వ తేది వరకు ప్రతిరోజు ఉదయం 5గంటల నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు సాయంత్రం 6గంటలకు ఆకాశ దీపారాధన కార్తీక పురాణ ప్రవచనములు నెలరోజుల పాటు విశేష అభిషేక అర్చన హోమ కార్యక్రమాలు ఉంటాయని శివాలయం ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వేదమూర్తులు శ్రీకేతముక్కల సురేష్‌కుమార్‌శాస్త్రి కేతముక్కల అనిరుద్‌శర్మ తెలిపారు. నవంబర్2న శనివారం సాయంత్రం 6గంటలకు ఆకాశ దీపారాధన నవంబర్12న కార్తీక శుద్ధ ఏకాదశమి మంగళవారం ఉదయం 10గంటల నుండి సామూహిక సత్యనారాయణస్వామి వ్రతములు నవంబర్15న శుక్రవారం కార్తీక పౌర్ణమి తెల్లవారుజామున 4గంటలనుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు తీర్ధ ప్రసాదాలు స్వీకరించి శ్రీరాజరాజేశ్వరి సమేత శ్రీరాజరాజేశ్వరస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని అనిరుధ్‌శర్మ తెలిపారు.

## మానవ హక్కులు, చట్టాలపై అవగాహన



వైరా, అక్టోబర్30,ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌ఆదూరి మణి అధ్యక్షతన బుధవారం అంగన్‌వాడీ టీచర్లకు మానవ హక్కులు, మహిళా చట్టాలపై అవగాహన నిర్వహించారు. మా పనులు మేము చేసుకుంటూ కొంత సమయాన్ని మానవ హక్కులను ప్రచారం చేయడానికి స్వచ్ఛందంగా కేటాయించి పనిచేస్తున్నామని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన మహిళా హక్కులను దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హ్యూమన్ రైట్స్ సొసైటీ, బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ మహిళలకు సమాజంలో అనేక చట్టాలు ఉన్నాయని, వాటిని తెలుసుకొని మరికొంత మందికి తెలియజేయాలని కోరారు. మహిళా హక్కులు, వినియోగదారుల హక్కు చట్టం పోక్సో చట్టం, పోలీస్ చట్టం, బాల్య వివాహాలు మొదలగు చట్టాలపై అవగాహన కల్పించి నూతన చట్టాలపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షేక్ బిజాన్‌బి, ఖానాపురం, గన్నవరం, గొల్లపూడి, పాలడుగు, గొల్లెనపాడు, రెబ్బవరం, అష్ణగుర్తి, కొండకొడిమ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



వైరా, అక్టోబర్30,ప్రభాతవార్త:

స్థానిక వాణి వివేకానంద విద్యాలయంలో గత పది సంవత్సరాలుగా పనిచేస్తున్న కె.నాగరాజు ఇంగ్లీష్, షేక్ ఖాసిం గణితం, ఎం.నగేష్ ఫిజిక్స్ ఇటీవల ప్రకటించిన డిఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు పొంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం వలన వారిని స్కూలు యాజమాన్యం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అవకాశాలు వస్తే మంచి స్థాయిలో ఉంటారని నిరూపించారని మాట్లాడటం జరిగింది. అలాగే విద్యార్థిని, విద్యార్థులు మన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరరావు ప్రిన్సపా చుండూరు వాణి, కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని,

## సకల ఉద్యోగుల వన సమారాధనను విజయవంతం చేయండి...



కారేపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త :

సకల ఉద్యోగుల వన సమారాధనను విజయవంతం చేయాలని సింగరేణి మండల ఎంపీవో, మండల పంచాయితీ అధికారుల సంఘం అధ్యక్షులు మల్లెల రవీంద్రప్రసాద్ బుధవారం పేర్కొన్నారు. కారేపల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగుల వనసమారాధన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... నవంబర్ 3న ఖమ్మంలోని చెరుకూరి మామిడితోటలో ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో వనమహోత్సవం జరుగుతుందన్నారు. ఈ వన మహోత్సవానికి ఉద్యోగులందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఉద్యోగులందరి ఐక్యతను చాటే విధంగా అందరూ కలిసి సమన్వయంతో ఉంటే మెరుగైన సమాజం ఏర్పాటు అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దాక్ ఎస్ సంపత్‌కుమార్, ఎంపీడీవో జి సురేందర్, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## చరణ్‌రెడ్డిని కలిసిన యువజనులు,కాంగ్రెస్ శ్రేణులు



కామేపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డిని యువజనులు, కాంగ్రెస్ శ్రేణులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.మండల పరిధిలోని యువజనులు,కాంగ్రెస్ శ్రేణులు చరణ్‌రెడ్డి ని కలిశారు.ఈ సందర్భంగా చరణ్‌రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు 6గ్యారంటీ స్కీంలను ప్రజలకు అందించి సర్కారుకు మంచి పేరును తీసుకురావాలని కోరారు.రాబోవు ఎన్నికలలో పార్టీ విజయ సాధనకు ఇప్పటి నుండే సైనికుల్లా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు.పనిచేసే యువజనులకు కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యత లభిస్తుందని స్పష్టం చేశారు.నవంబర్ 6 నుండి ప్రభుత్వం నిర్వహించనున్న ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే పై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డ వేణు,గుండ్ల రమేష్,గుండ్ల ఆనందరావు,వెంకన్న, ముక్కాలం తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసన్న వేడుకలో రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి



కామేపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో చల్లగొండ నిశ్చిత్ అన్నప్రాసన్న కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ వేడుకలో తెలంగాణ అగ్రికల్చర్ ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొని నిశ్చిత్‌ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, దొడ్డ వేణు, జన్నారపు లింగయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి...



కారేపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త :

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని కారేపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్‌బాబు బుధవారం సూచించారు. కారేపల్లి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులకు మద్దతు ధర లభించడంతో పాటు రైతులకు సంబంధించిన నగదు రైతుల బ్యాంకు అకౌంట్‌లో నమోదు అవుతాయని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందన్నారు. కారేపల్లి మండల పరిధిలో 5ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, వాటిని వినియోగించుకుని లబ్దిపొందాలని సూచించారు. ధాన్యం మద్దతు ధర సన్నాలకు రూ. 2,320లతో ఆటు రైతులు వరి ధాన్యాన్ని కల్లాలలో ఆరపెట్టుకొని 17శాతం లోపు తేమ లేకుండా చూసుకోవాలన్నారు. బోనస్‌గా రూ. 500లు చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, సమైఖ్య అధ్యక్ష కార్యదర్శులు సుజాత, నాయిని నాగమణి, సీసీలు చైతన్య, తుమ్మలపల్లి అనిల్, పగడాల పుష్ప, గౌసియా భేగం, విజయలక్ష్మి, ఐకెపి సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కారేపల్లి, అక్టోబర్ 30,, ప్రభాతవార్త :

విద్యుత్ చార్జీలు పెంపుదల ప్రజలపై భారం పడుతుందని గమనించి ముందుగానే బీఆర్‌ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒత్తిడి మేరకే రాష్ట్రంలోని విద్యుత్ సంస్ధలు చార్జీలను పెంచకుండా నిర్ణయం తీసుకున్నాయని, దీంతో సామాన్యులకు బారం పెరగకుండా ఊరట కలిగిందని నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ బుధవారం పేర్కొన్నారు. బస్టాండ్ సెంటర్‌లో గల తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావుతో కలిసి మాట్లాడుతూ.... రాష్ట్రంలోని విద్యుత్ సంస్ధలు విద్యుత్ వినియోగదారుల బిల్లులను పెంచాలని, తీసుకున్న నిర్ణయాన్ని మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ నేతలు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి చేయడంతోనే ప్రభుత్వం వెనకడుగు వేసిందన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలవమైందన్నారు. రైతు రుణమాఫీ చేయకపోగా రైతుబంధును నిలిపివేసిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందన్నారు. తొలుత టపాసులుతో కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షురాలు ధారావత్ మంగీలాల్, బానోతు రాందాస్, జూపెల్లి రాము, సిద్దంశెట్టి చిన్ననాగయ్య, భర్మావత్ రాందాస్, తమ్మినేని ముత్తయ్య, సురభి, సాగర్, గంగరబోయిన సత్యనారాయణ, రెడ్డెబోయిన వెంకటేశ్వర్లు, నవీన్, పోగాకు సాయి, అజ్మీర సూక్యా పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగికి జీఎం చేయూత



సత్తుపల్లి, ప్రభాతవార్త : సత్తుపల్లి సింగరేణి గెస్ట్‌హౌస్ నందు గత తొమ్మిది సంవత్సరాలుగా పనిచేస్తున్న నాగరాజును అను ఉద్యోగి అనారోగ్య కారణంగా కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎంసాలెం రాజు ఆధ్వర్యంలో బుధవారం నాగరాజు రూ.47వేలు అందజేయడం జరిగింది. గెస్ట్‌హౌస్ నందు నిర్వహిస్తున్న నాగరాజు స్టోన్ సమస్యతో బాధపడుతున్న సింగరేణి ఉద్యోగులు అందరం తమ వంతు సహాయంగా రూ.47వేలు సేకరించిన జీఎం చేతులమీదుగా నాగరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు ఎం.వీ.నరసింహారావు, ప్రహ్లాద, ఏజీఎం సివిల్, రామకృష్ణ, పీయు శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు పూజలు



సత్తుపల్లి, ప్రభాతవార్త : సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ పార్కు ఎదురుగా ఏం చేసి ఉన్న యాకశిల పదునెట్టంబడి నిర్మితమైన శ్రీహరిహరత్మజ అయ్యప్ప స్వామి 9వ వార్షికోత్సవం వేడుకలు బుధవారం కమిటీ గౌరవాధ్యక్షుడు ద్రోణంరాజు మల్లికార్జునశర్మ అధ్యక్ష, కార్యదర్శులు దోనపాటి అమరలింగేశ్వరరావు, బొంతు శ్రీనివాసరావు, వందనపు సత్యనారాయణ, బిమిశెట్టి శ్రీనివాసరావు, చింతలపాటి సత్యనారాయణల ఆధ్వర్యంలో కనులపండుగ వేడుకలు జరిగాయి. వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్పస్వామి దేవాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని కడియపులంక నుంచి రామారావు బృందం సభ్యులు రెండు వేల క్వింటాల చామంతి, బంతిపూలు, లిల్లీ పూలతో అద్భుతంగా అలంకరించారు. ఈ వార్షికోత్సవ మహోత్సవానికి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్, విజయకుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై కాగా వీరికి ఆలయ కమిటీ ప్రత్యేకంగా స్వాగతం పలికారు. అనంతరం అయ్యప్పస్వామి ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు ద్రోణం రాజుమల్లికార్జునశర్మ వారిని



ప్రత్యేకపూజలు చేయించసాగారు. సత్తుపల్లి మండలంతో పాటు చుట్టుపక్కల మండలాలు చెందిన అయ్యప్పస్వాములు దాదావు నాలుగు వేల మంది హాజరు కాగా మీరందరూ మహాపడిపూజ కార్యక్రమంలోహాజరై ప్రత్యేక భజనతలు చేశారు. స్వాములు భజనలతో అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణం మొత్తం అయ్యప్ప శరణంతో మారుమ్రోగింది. బుధవారం రాత్రి మహాపడిపూజ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలోఅయ్యప్పస్వాములు హాజరై ప్రత్యేక భజన నల్లు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు రావి నాగేశ్వరరావు, గుందు ఉమామశ్వరరావు, కొత్తూరు రాజా తదితర కమిటీల ఆధ్వర్యంలో వార్షికోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

# బాల భారతిలో ఘనంగా దీపావళి వేడుకలు



తల్లాడ, అక్టోబర్ 30, ప్రభాతవార్త : స్థానిక బాలభారతి విద్యాలయంలో పర్యావరణ పరిరక్షణ యుతంగా దీపావళి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి పాల్గొని పర్యావరణానికి హాని కలగకుండా దీపావళి వేడుకలను ఎలా జరుపుకోవాలో వివరించారు. పిల్లల చేత తయారుచేయబడిన వివిధ క్రాఫ్ట్ వర్క్ తోరణాలు, దీపాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జవహర్‌బాల్ మంచ్ సంఘం తరఫున పదవ తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్. దామోదర్ ప్రసాద్, కెఎస్ఎం విద్యా సంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, ఏఓ యాచమనేని శశాంక్, ఎర్రి నరసింహారావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుస్తులు పంపిణీ




తల్లాడ, అక్టోబర్ 30, ప్రభాతవార్త : మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో బహుజన్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ పేదరికంలో ఉన్న వారికి తన వంతు కర్తవ్యంగా ఆదుకోవడం కోసం దుస్తులు పంపిణీ చేయడం మంచి శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణను రాజకీయాల్లోకి రావాలని పలువురు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, పగడాల లచ్చిరెడ్డి, గొర్ల వెంకటేశ్వర్లు, కోనా శ్రీనివాసరావు, ధర్మసోత్ దశరథ్ నాయక్, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్లు ఆవిష్కరణ



తల్లాడ, అక్టోబర్ 30, ప్రభాతవార్త : నవంబర్ 4న హైదరాబాద్‌లో మీ సేవ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరించారు. బుధవారం ఖమ్మం టీడీడీసి భవనంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాజిరి శ్రీనివాసరావు, కామిశెట్టి శ్రీను మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా మీ సేవ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లో జరిగే మీ సేవ ఆవిర్భావ దినోత్సవం వేదిక కానుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్యశాఖా మంత్రి డి. శ్రీధర్‌బాబు, ఐటి కమీషనర్ కెవస్. రంజన్, ఈఎస్‌డి కమీషనర్ రవికిరణ్ హాజరు కానున్నారని, ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నుండి ప్రతి మీ సేవ ఆపరేటర్ హాజరై జిల్లా సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్. వేణుగోపాల్‌రెడ్డి, తూమాటి మధు, కుర్రా అనిల్, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వి. కిషోర్, నాగేంద్ర, ఎస్. నాగయ్య, ఎస్‌కె. జరీనా, ఎస్‌కె. సలీమా పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్


# 350 మంది అయ్యప్పలకు అన్నదానం





కల్లూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త : అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 9వ తేదీ నుండి నవంబర్ 17వ తేదీ వరకు రోజుకు సుమారు 350 మంది అయ్యప్పలకు మధిర రోడ్డులో గల నాగుబండి శ్రీనివాసరావు నూతన భవనంలో అన్నదాన కార్యక్రమం జరుగుతూ ఉంది. ఈ కార్యక్రమంలో దాతల సహాయ సహకారాలతో ఈ అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు కాటేపల్లి రజనీకాంత్ మీడియాతో అన్నారు. స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్క దాతలకు అయ్యప్పల తరఫున ప్రత్యేక శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ధర్మ ప్రచార సభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ కమిటీ సభ్యులు లంకా అప్పల్నాయుడు, ప్రముఖ పట్టణ వ్యాపారవేత్త మోటమర్రి వేణు, ఆళ్ళ వెంకటేశ్వర్లు, సురేష్, భరత్, కిషోర్, రాంబాబు, సాగర్, జల్లా శ్రీనివాసరావు, మాధవరావు, కిట్టు, సంఘ సభ్యులు, అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రహదారులపై స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



తల్లాడ, అక్టోబర్ 30, ప్రభాతవార్త : రహదారులపై స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నత్తెనపల్లి నరేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లాడ మేజర్ గ్రామపంచాయితీలో ఉన్న రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, గత పది సంవత్సరాలుగా పాలించిన బీఆర్ఎస్ గాని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ కాని తల్లాడ మండల అభివృద్ధిపై, తల్లాడ గ్రామ పంచాయితీ అభివృద్ధిపై దృష్టి సారించడం లేదన్నారు. తల్లాడలో రోడ్ల మీద స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వలన ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడం వలన ఎన్నో ప్రమాదాలకు కారణం అవుతుందని, ఎంతో మంది యువజనులు, రైతులు, కార్మికులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని తల్లాడ మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులంతా తల్లాడ అభివృద్ధికి కృషిచేయాలని వారు డిమాండ్ చేశారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి



తల్లాడ, అక్టోబర్ 30, ప్రభాతవార్త : బాల్య వివాహాలను అరికట్టాలని ఎంపిడిఓ చంద్రమౌళి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఖమ్మం ఆదేశాల మేరకు మండల కేంద్రమైన తల్లాడలో పారా లీగల్ వాలంటరీ గొల్లమందల పద్మ అధ్యక్షతన నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ 2006 చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన అమ్మాయి, 21 సంవత్సరాలు నిండిన అబ్బాయి మాత్రమే వివాహానికి అర్హులైనప్పటికీ చిన్న వయసులోనే ఇంకా వివాహాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టం విద్యా హక్కులని గ్రామపంచాయితీ సెక్రటరీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి శ్రీదేవి, పంచాయితీ సెక్రటరీ కృష్ణారావు, ఏపిఓ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి

## -ఖమ్మం సిపి సునీల్‌దత్ వెల్లడి

*నేలకొండపల్లి, ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరు రక్తదానం చేసి తద్వారా ప్రజల ప్రాణాలను కాపాడి, ప్రాణదాతలు కావాలని ఖమ్మం జిల్లా సిపి సునీల్‌దత్ వెల్లడించారు. అన్ని దానాలలో కెల్ల రక్తదానం గొప్పదని, రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆయన చెప్పారు. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఖమ్మం రూరల్ పోలీస్ సబ్‌డివిజన్ వారి ఆధ్వర్యంలో మెగా రక్తదానం శిభిరంను నిర్వహించారు. ఈ మెగా రక్తదానం శిభిరంలో దాదాపు 753 మంది ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం శిభిరంకు వచ్చి రక్తదానం చేసారు. తొలుత ఈ రక్తదానం శిభిరంను ఖమ్మం జిల్లా సిపి సునీల్‌దత్ ప్రారంభించారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో సిపి సునీల్‌దత్ మాట్లాడుతూ ప్రతి రెండు సెకండ్‌లకు ఎవ్వరికో ఒకరికి రక్తం అవసరం ఉంటుందని ఆయన చెప్పారు. మీ రక్తం ఒకేసారి ఒకరికన్నా ఎక్కువ మందికి సహాయపడుతుందని ఆయన చెప్పారు. సకాలంలో రక్తం అందక పోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు







రక్తదానం చేయవచ్చునని ఆయన చెప్పారు. యువత సన్మార్గంలో పయనించాలని ఆయన అన్నారు. మాదకద్రవ్యాలకు దూర ంగా యువత ఉండాలని ఆయన చెప్పారు. రక్తదానం చేయడానికి వాలంటీర్‌లుగా ముందుకు వచ్చిన పోలీసు సిబ్బంది, ఆటోడ్రైవర్‌లు, సామాన్య ప్రజలు, యువకులు, వివిద రాజకీయ పార్టీల నాయకులకు, కార్యకర్తలు, ప్రజలు అందరికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అలాగే, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన సర్టిఫికెట్‌లను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రేస్

ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మెంబర్ బొడ్డు బొందయ్య, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చుకూరి నాగరాజు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మాజీ

సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, నెల్లూరి భద్రయ్య, స్దానిక గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, అడిషనల్ డిసిపి జి.ప్రసాదరావు, ఖమ్మం రూరల్ ఏసిపి బి.తిరుపతిరెడ్డి, కూసుమంచి సిఐ టి.సంజీవ్, ముదిగొండ సిఐ ఓ.మురళి, నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్, కూసుమంచి ఎస్సై జే.నాగరాజు, స్దానిక సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, స్దానిక కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, మండల కాంగ్రేస్ నాయకులు మైసా శంకర్, గుండా బ్రహ్మం, జెర్రిపోతుల సత్యనారాయణ, జెర్రిపోతుల అంజనీ, ఖమ్మం రూరల్ సబ్‌డివిజన్ పరిదిలోని వివిద మండలాల ఎస్సైలు, కారేపల్లి, కామేపల్లి ఎస్సైలు, వివిద మండలాలకు చెందిన పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు డిసిఎంఎస్ ఆధ్వర్యంలో సింగారెడ్డిపాలెం రెవెన్యూ పరిధికి సంభందించిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి నాగేశ్వరి, స్దానిక గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మండల కాంగ్రేస్ నాయకులు నల్లాని మల్లిఖార్జున్‌రావు, రైతులు భూక్య రవి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 4రోజుల పాటు పత్తి కొనుగోళ్ళ కేంద్రంకు సెలవులు

దీపావళి పర్వదినోత్స వంను పురస్కరించుకుని సువర్ణాపురం గ్రామం నందు గల ఉషశ్రీ జిన్నింగ్ మిల్ నందు సిసిఐ వారు ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రం నందు నాలుగు రోజుల పాటు పత్తి కొనుగోళ్ళు నిలిపివేసి సెలవులు ప్రకటించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు తెలిపారు. ఈ నెల 31వ తేదీ నుంచి వచ్చే నవంబర్ 2వ తేదీ వరకు పత్తి కొనుగోలు కేంద్రంకు సెలవులు ఉంటాయని చెప్పారు. తిరిగి వచ్చే నవంబర్ 4వ తేదీన పత్తి కొనుగోళ్ళు యధావిధిగా కొనసాగుతాయని, ఈ విషయాన్ని రైతులు తెలుసుకోవాలని చెప్పారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడండి



*నేలకొండపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐక్యంగా పోరాడాలని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. బుధవారం బైరవునిపల్లి గ్రామం నందు బిఆర్ఎస్ గ్రామశాఖ జనరల్‌బాడి సమావేశం ఆపార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కనకబండి మధుసూ దన్‌రావు అధ్యక్షతన జరిగింది. ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ అధికారం లోకి వచ్చి దాదాపు ఏడాది కావస్తున్నా ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఏఒక్కటి సక్రమంగా అమలు చేయలేదని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. ఎన్నికలలో గెలుపొందేందుకు కాంగ్రేస్ నాయకులు ఆచరణ సాధ్యం కాని అనేక హామీలను ప్రకటించిందని ,గత బిఆర్ఎస్ ట ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది దేశంలోనే అగ్రస్దానంలో నిలిచిందని ,బిఆర్ఎస్ పార్టీ పటిష్టం కోసం కృషి చేస్తున్న పార్టీ నాయకులను, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, రేణుబాబు దంపతులను ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు మరికంటి రేణుబాబు, మత్స్య పారిశ్రామిక అభివృద్ధి సంస్ద చైర్మన్ మల్లెబోయిన సైదులు, నేలకొండపల్లి పిఏసిఎస్ డైరక్టర్ కనకబండి కనకరాజు, బొల్లం సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు పెద్దపాక వెంకటేశ్వర్లు, అజయ్‌తండా గ్రామ మాజీ సర్పంచ్ బాణోత్ పార్వతి,శంకర్ దంపతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



*కూసుమంచి, అక్టోబర్30 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పాలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందజేశారు. రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫార్స్ మేరకు జీళ్లచెరువుకు చెందిన మల్లం వీరభద్రంకు రూ.14వేలు, కత్తి వీరభద్రంకు రూ.35వేల చెక్కులను బుధవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొంత ఆసరాగా ఉంటుందన్నారు. పార్టీలకు అతీతంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్‌నాయక్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, సీనియర్ నాయకులు ఎడవెల్లి రాంరెడ్డి, పెంద్ర అంజయ్య, కేశవరెడ్డి, కంచర్ల జీవన్‌రెడ్డి, కొరివి వెంకటరత్నం, కొండ శ్రీనివాస్, మునుగంటి రాములు, శేఖర్‌రెడ్డి, పల్లెబోయిన శ్రీను పాల్గొన్నారు.

## ఓవరాల్ చాంపియన్ షిప్ కూసుమంచి విద్యార్థులు

*కూసుమంచి, అక్టోబర్30 (ప్రభాతవార్త) :*



బోనకల్ జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి బీసీ గురుకుల సోర్ట్స్ మీట్ అండర్ 14 విభాగంలో నాయకన్‌గూడెంలోని మహాత్మా జ్యోతీ బాఫూలే గురుకుల విద్యాలయం విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ మల్లయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీలో ప్రథమస్థానం సాధించారన్నారు. అథ్లెటిక్స్ విభాగంలో క్లీన్‌స్వీప్ సాధించినట్లు పేర్కొన్నారు. 100, 200, 600మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం, లాంగ్‌జంప్‌లో ప్రథమ, ద్వితీయస్థానాలు, షాట్‌పుట్‌లో ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించి ఉమ్మడి జిల్లాలో ఓవరాల్ చాంపియన్‌షిప్ గా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆర్‌సీవో ఒబులారాణి, డీసీవో జ్యోతిర్మయి, ప్రిన్సిపాల్ పి మల్లయ్య, ఏటీపీ డిప్యూటీ వార్డెన్, ఉపాద్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## కాలువపనులు పరిశీలించిన ఎస్ఈ

*కూసుమంచి, అక్టోబర్30 (ప్రభాతవార్త) :*



ఇటీవల వచ్చిన వరదలకు పాలేరు రిజర్వాయర్‌కు వరద పోటెత్తి పెద్దకాలువకు గండిపడిన సంగతి పాఠకులకు విధితమే. ఆ గండిని రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలమేరకు అధికారులు పూడ్చారు. ఈ సందర్భంగా బుధవారం రంగుల బ్రిడ్జీ వద్ద రివిట్‌మెంట్, కాలువ పనులను ఇరిగేషన్ ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, డీఈ రత్నకుమారి సిబ్బందితో కలిసి పరిశీలించారు. కాలువ రివిట్‌మెంట్ పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. మట్టికట్టను పటిష్టపరచాలని సూచించారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పనులు చేపట్టాలని కోరారు.

## ఇండేన్ గ్యాస్ కస్టమర్లకు లక్కీడ్రా

### 100 మంది కస్టమర్లకు 25 గ్రాముల సిల్వర్ కాయిన్‌లు
### తదుపరి డ్రా క్రిస్మస్,సంక్రాంతికి షెడ్యూల్ చేస్తామని వెల్లడి





*కూసుమంచి, అక్టోబర్30 (ప్రభాతవార్త) :*

ఇండేన్ గ్యాస్ కస్టమర్లు లక్కీడ్రా సద్వినియోగం చేసుకోవాలని ఇందిర ఇండేన్ గ్యాస్ డిస్టిబ్యూటర్ పి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కూసుమంచి మండలంలోని ఇందిర ఇండేన్ కార్యాలయంలో జరిగిన లక్కీడ్రా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం, సూర్యాపేట ఎల్ఎస్ఏ, ఇందిర ఇండేన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సేల్స్ ఆఫీసర్ అంకుర్ అశోక్ ఓలె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇండనే స్టవ్ ఎక్సేంజ్ సిల్వర్ కాయిన్ లక్కీడ్రా తెలంగాణ వ్యాప్తంగా 100మంది డిస్ట్రిబ్యూటర్లు నిర్వహించారన్నారు. 100మంది కస్టమర్లకు ఒక్కొక్కరికి 25గ్రాములు సిల్వర్ కాయిన్ అందజేయడం జరిగిందన్నారు. ఇండియన్ ఆయిల్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆఫీస్‌తో సహా వీడియో కాన్ఫరెన్సింగ్ అనుసంధానించిన పంపిణీదారుల ప్రాంగణంలో లక్కీడ్రా జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. హై థర్మల్ ఎఫిషియెన్సీ స్టవ్‌లు సంవత్సరానికి ఒక సిలిండర్‌ను ఆదా చేస్తాయి కాబట్టి ఇండేన్ కస్టమర్లు హెచ్‌టీఈ స్టవ్‌ని ఉపయోగించమని ప్రోత్సహించారు. తదుపరి డ్రా క్రిస్మస్, సంక్రాంతి సమయంలో షెడ్యూల్ చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారులతో పాటు, కాయిన్ గెలుచుకున్న కస్టమర్లు, ప్రొప్రైటర్ పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కేటాయింపునకు బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**రైస్ మిల్లుల్లో తాళ్‌పేరుతో ధాన్యంలో కోతలు పెట్టవద్దు**

**రైస్ మిల్లర్ల ధాన్యం కేటాయింపుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** జిల్లాలోని రైస్ మిల్లర్లకు వరి ధాన్యం కేటాయింపు చేసేందుకు బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చూపించడం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కేటాయింపు, బ్యాంక్‌గ్యారంటీపై మిల్లర్లతో బ్యాంక్ అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ,సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని అన్నారు. పౌర సరఫరాల కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా రైస్ మిల్లులకు బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయింపు చేయడం జరుగుతుందని ప్రభుత్వం పాలసీ నిర్ణయించి ఉత్వర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎటువంటి బకాయిల చరిత్ర లేని మిల్లర్లు, మిల్లింగ్ సామర్థ్యంపై 10శాతం బ్యాంకు గ్యారంటీ 25శాతం సెక్యూరిటీ డిపాజిట్ గతంలో బకాయిలు ఉండి సకాలంలో పెనాల్టీతో సహా చెల్లించిన మిల్లర్లు 20శాతం బ్యాంకు గ్యారంటీ 25శాతం సెక్యూరిటీ డిపాజిట్, వంద శాతం బకాయిలు చెల్లించి 25శాతం పెనాల్టీతో డిఫాల్ట్ ఉన్న మిల్లర్లు 25శాతం బ్యాంకు గ్యారంటీ 25శాతం సెక్యూరిటీ డిపాజిట్ చేపెట్టాల్సి ఉంటుందని అన్నారు.

రైస్ మిల్లులకు ధాన్యం మొత్తం కేటాయింపుల ప్రకారం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరిగా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం శుభ్రం చేయకుండా కొనుగోలు చేయవద్దని ఆదేశాలు జారీ చేశామని, మిల్లుల వద్ద తాళ్‌పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరత లేకుండా చూసుకోవాలన్నారు.నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో అధికంగా ధాన్యం కొనుగోలు కూడా లేదని, మనపై అధికంగా ఒత్తిడి లేకపోయినా ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదన్నారు. ఖమ్మం, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాలకుక సంబంధించి గోడౌన్ స్పేస్ ఉన్నందున ముందుగా ఖమ్మంజిల్లా స్పేస్, ఎఫ్‌సిఐ అలాట్మెంట్ జరిగేలా చూడాలని అన్నారు. మిల్లుల వద్ద ఉన్న గన్ని బ్యాగులు కొనుగోలు కేంద్రాలకు త్వరగా అందజేయాలని కలెక్టర్ సూచించారు.కొనుగోలు కేంద్రాలకు దగ్గర్లోని రైస్ మిల్లులకు ధాన్యం ట్యాగింగ్ చేయాలని, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఎప్పుడు ఎంత వస్తుందో ప్రణాళిక తయారు చేసుకొని దాని ప్రకారం సన్నద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి చందన్‌కుమార్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు ఏరియాలో 83శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**- కొత్తగా 312 క్వార్టర్లకు ప్రతిపాదనలు పంపాం**

**- ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఈ నెలలో మాసంలో 83శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాలు నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 11,16,500 టన్నులకు గాను 9,30,351 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి 83శాతం నమోదు చేశామన్నారు. అదేవిధంగా 9,22,423 టన్నుల బొగ్గును ఏరియా నుంచి రవాణా చేయడం జరిగిందన్నారు. ఈ నెలలో మణుగూరు ఏరియా ఓవర్‌బర్డెన్ లక్ష్యం 15లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 13.5 లక్షల క్యూబిక్ మీటర్లు వెలికితీయడం జరిగిందని తెలిపారు. ఏరియాలో ఎక్కువ క్వార్టర్లు శిథిలావస్థలో ఉన్నాయని, కొత్తగా ఎంసీ టైపు 240, ఎంబీ టైప్ 48, ఎంఎల్ఏ టైప్ 24 క్వార్టర్లు మొత్తం 312 క్వార్టర్లు నిర్మించేందుకు ప్రతిపాధనలు రూపొందించి పంపించడం జరిగిందన్నారు. విధులకు గైర్హాజరయ్యే ఉద్యోగులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతిఒక్కరు సక్రమంగా విధులకు హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డాక్టర్ శేషగిరిరావు, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## దీపావళి ప్రమిదలకు భలే గిరాకీ

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్30, ప్రభాతవార్త:** నరక చతుర్ధశి, దీపావళి పండుగ దినాలలో దీపాదానం చేసేందుకు ఉపయోగించే మట్టి ప్రమిదలకు గిరాకీ పెరిగింది. నగరంలోని పలు కూడలిలో మట్టితో తయారు చేసిన రకరకాల డిజైన్లతో కూడిన ప్రమిదలను మహిళలు కొనుగోలు చేస్తున్నారు. కొత్త కొత్త నగీషిల ప్రమిదలు ఆకర్షిస్తున్నాయి. కలకత్తా, రాజస్థాన్, గుజరాత్ 50 నుండి 100రకాల ఆకాశ దీపాలు, శంఖు ప్లేట్లు,21 దీపాల ప్లేట్లు, నెమలి ప్లేట్లు, కలశం స్టాండ్, తులసి కోటాలు, పింగాణి కుందులు,లక్ష్మి గణేష్ ప్లేట్లలను విక్రయించారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది ప్రమిదల రేట్లు కొద్ది స్థాయిలో అధికంగా విక్రయిస్తున్నారు. పర్వదినాలు కావడంతో మార్కెట్లో బంతిపూలు విక్రయిస్తున్నారు. ప్రతి ఇల్లు దీపాలతో కనిపించాలని పెద్ద సంఖ్యలో నగర వాసులు ప్రమిదలను డజన్ల చొప్పున కొనుగోలు చేస్తున్నారు. దీపం లక్ష్మి స్వరూపంగా ఆధ్యాత్మిక గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. అందువల్లనే నిత్యాదీపారాధన జరిగే ఇళ్ళలో లక్ష్మిదేవి ఉంటుందని వారి నమ్మకం. దీపావళి రోజున దీపాలు వెలిగించడం వలన లక్ష్మిదేవి ప్రీతి చెందుతుంది. సంపదలతో పాటు జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని వారి నమ్మకం. నరక చతుర్ధశి, దీపావళి, కార్తీమాస తొలిరోజున దీపాదానాలు చేయడం వలన లక్ష్మిదేవి అనుగ్రహం కలుగుతుందని భక్తుల నమ్మకం.

## సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి





**- నవంబర్ 6 నుంచి జిల్లాలో ప్రారంభం**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, అక్టోబర్ 30 – ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. వచ్చే నెల 6 నుంచి మొదలయ్యే సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మండల స్టాటిస్టికల్ ఆఫీసర్లు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లకు ఐడీవోసీలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకొని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరించాలని అన్నారు. ప్రజల జీవన స్థితి, ఇతర పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈసర్వే చేపడుతుందని అన్నారు. దీనిద్వారా ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కార మార్గాలను గుర్తించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

ఈ సర్వేలో ప్రజల నుంచి తీసుకోవాల్సిన వివరాలు, ఇతర అంశాలపై ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు అవగాహన ఉండాలని అన్నారు. ప్రతీఇంట్లో నివసించే వారి సంఖ్య, ఇంటి నంబర్, ఇంటి యజమాని, పేరు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు తదితర వివరాలు ఫారంలో నమోదు చేయాలన్నారు. ఇంటి సర్వే పూర్తి అయిన వెంటనే వివరాలు నింపిన స్టిక్కర్లను ఇంటి గోడపై అతికించాలని అన్నారు. ఎన్యుమరేటర్ తనకు నిర్దేశించిన డేటా ఎంట్రీ కేంద్రానికి వెళ్లి ఆపరేటర్‌తో డేటా ఎంట్రీని పూర్తి చేయించాలని అన్నారు.

డేటా ఎంట్రీ సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జెడ్పీ సీఈవో చంద్రశేఖర్, సీపీవో సంజీవరావులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు వచ్చేవరకు పోరు ఆగదు

**టియుడబ్ల్యూజె టిజెఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**

**ఖమ్మం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**






జర్నలిస్టుల చిర కాల స్వప్నం నెరవేర్చుకునేందుకు మూడు యూనియన్లు ఐక్యంగా కలిపి ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నామని టియుడబ్ల్యూజె, టిజెఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి అన్నారు. బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో యూనియన్ జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. గత 20ఏళ్ల నుంచి ప్రతి జర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇళ్లస్థలాల కోసం ఉద్యమిస్తూనే ఉన్నామని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రావడమే అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. సీనియార్టీ ఇతర అంశాలను కూడా తీసుకుంటూ ప్రతి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు ఐక్యంగా టీజేఎఫ్ ఉద్యమిస్తుందన్నారు. ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని జర్నలిస్టు యూనియన్ పిలుపు ఇవ్వగానే ప్రతి జర్నలిస్టు సంసిద్ధంగా ఉంటూ యూనియన్ బలోపేతానికి పాటుపడాలని పిలుపునిచ్చారు.